1st Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health | Best for Readers | THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 116 | శనివారం 02 మే 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.




## గుడ్లవల్లేరులో ఎల్‌వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులో ఎల్వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్ ప్రారంభం

ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం

రూ.7 కోట్ల వ్యయంతో దాతల సహకారంతో ఆసుపత్రి నిర్మాణం

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్

ప్రారంభం అనంతరం ఆసుపత్రిలోని విభాగాలను పరిశీలించిన సీఎం

2

# మరో 4 ఈఎస్‌ఐ ఆసుపత్రులు




శ్రామికుల కోసం 15 'లేబర్ అడ్డా'లు

పనిలేనప్పుడు వారికి అక్కడే నైపుణ్య శిక్షణ

ఒకటో తేదీ అంటే గుర్తొచ్చేది 'పేదల సేవే'

ప్రతి నెలా రూ.2,721 కోట్లు పింఛన్లుగా అందిస్తున్నాం

కృష్ణా జిల్లా పమిడిముక్కల ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 01)

శ్రామికుల కష్టంతోనే సమాజం అభివృద్ధిలో ముందుకెళుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎండావానా లెక్కచేయక ప్రమాదకర పరిస్థితుల్లోనూ కష్టపడి పనిచేసే కార్మికులకు సెల్యూట్ చేశారు. కార్మికుల ఆరోగ్య సంరక్షణ కోసం అమరావతి, అచ్యుతాపురం, కర్నూలు, శ్రీసిటీల్లో కొత్తగా ఈఎస్‌ఐ ఆసుపత్రులు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. పనికోసం ఎండా వానల్లో ఎదురుచూస్తూ నిలబడే కార్మికుల కోసం 'లేబర్ అడ్డా'ల పేరుతో ప్రయోగాత్మకంగా 15 షెల్టర్లు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ఎవరికైనా పని చేసేవాళ్లు కావాలని ఫోన్ చేస్తే ఇక్కడి నుంచి పంపిస్తామని, భవిష్యత్తులో వీటిని నైపుణ్య శిక్షణ కేంద్రాలుగా మారుస్తామని తెలిపారు. పని ఉంటే వెళ్తారని, లేనప్పుడు నైపుణ్య శిక్షణ పొందే ఏర్పాటు చేస్తామన్నారు. కృష్ణా జిల్లా పమిడిముక్కలలో ప్రజావేదికలో భాగంగా ఏర్పాటుచేసిన 'పేదల సేవలో', 'మే డే' కార్యక్రమాల సభలో ముఖ్యమంత్రి శుక్రవారం మాట్లాడారు. ప్రధానాంశాలివీ..

**అసంఘటిత రంగ కార్మికుల కోసం ఏటా రూ.615 కోట్లు :** 'ఎన్టీఆర్ కార్మికుల కష్టాన్ని గుర్తించే.. తెలుగుదేశం పార్టీ గుర్తులో నాగలి, కార్మికుడు, గుడిసె లాంటి చిహ్నాలు పెట్టారు. ఒకటో తేదీ అంటే ప్రభుత్వానికి, తనకు గుర్తొచ్చేది పేదల సేవే. వారి రుణం తీర్చుకునేందుకే కష్టపడుతున్నాం. గత 22 నెలలుగా రాష్ట్ర పునర్నిర్మాణం కోసం రేయింబవళ్లూ శ్రమిస్తున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చాక.. ఇప్పటి వరకూ 62.47 లక్షల మందికి రూ.63,188 కోట్లను పింఛన్ రూపంలో అందజేశాం. ఒకటో తేదీ కోసం ప్రతి నెలా రూ.2,721 కోట్లను ముందుగానే పింఛన్లకు సిద్ధంగా పెట్టుకుంటున్నాం. రాష్ట్రంలోని 88 లక్షల మంది అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ఏటా రూ.615 కోట్లు ఖర్చు చేస్తున్నాం. కార్మికులు, పేదల కోసమే 263 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేశాం.

**లక్ష మంది కార్మికులకు నైపుణ్య శిక్షణ :** పోలవరం, అమరావతి నిర్మాణం, పారిశ్రామిక కారిడార్లు, లాజిస్టిక్, వ్యవసాయంలో అగ్రిటెక్.. వంటి అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. విశాఖలో గూగుల్ సంస్థ దేశంలోనే అతిపెద్ద పెట్టుబడి రూ.1.40 లక్షల కోట్లను పెడుతోంది. ▶మిగతా 2లో

## పవనన్నా.. ఇది మనందరి విజయం

### డిప్యూటీ సీఎం ప్రశంసలకు లోకేష్ స్పందన

- ఏపీలో నిన్న పదో తరగతి ఫలితాలు విడుదల
- గతేడాది కంటే మెరుగ్గా ఫలితాలు
- పదో తరగతి ఫలితాలపై లోకేష్ ను ప్రశంసించిన పవన్
- ధన్యవాదాలు తెలిపిన లోకేష్
- కూటమి ప్రభుత్వ సంస్కరణలతోనే మెరుగైన ఫలితాలని వెల్లడి
- విద్యాశాఖను దేశానికే ఆదర్శంగా నిలుపుతామని హామీ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 01)



పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించినందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. "పవనన్నా ఇది మనందరి విజయం" అంటూ వినమ్రంగా బదులిచ్చారు. టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాశాఖ, ప్రభుత్వం సమష్టిగా కృషి చేయడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. పవన్ కల్యాణ్ ప్రోత్సాహం, అందరి సహకారంతో ఏపీ విద్యాశాఖను దేశానికే రోల్ మోడల్‌గా నిలుపుతానని లోకేష్ స్పష్టం చేశారు.అంతకుముందు, పదో తరగతి ఫలితాలపై పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ▶మిగతా 2లో

## అమరావతికి నిధుల కేటాయింపుపై సజ్జల ఆగ్రహం

అమరావతి పనుల కోసం రూ. 2,400 కోట్ల నిధుల మంజూరు

భవనాల అలంకరణకు ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నారని మండిపాటు

సొంత ప్రయోజనాల కోసం చంద్రబాబు నిధులు మళ్లిస్తున్నారని ఆరోపణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 01)



అమరావతి అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర కేబినెట్ దాదాపు రూ. 2,400 కోట్ల నిధులు మంజూరు చేయడంపై వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శలు గుప్పించారు. కేబినెట్ నిర్ణయాలు విచిత్రంగా ఉన్నాయని, ఇవి కేవలం చంద్రబాబు గారి 'సంపద సృష్టి' కోసమే తప్ప ప్రజల కోసం కాదని ▶మిగతా 2లో

## ఇరాన్‌తో యుద్ధం ముగిసింది .. కాంగ్రెస్‌కు తెలిపిన శ్వేతసౌధం



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 01)

ఇరాన్‌తో యుద్ధానికి అనుమతి పొందాల్సిన అవసరం లేకుండా ట్రంప్ సర్కారు జాగ్రత్త పడింది. ఏప్రిల్‌లో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంతోనే ఆ యుద్ధం ముగిసిందని కాంగ్రెస్‌కు శ్వేతసౌధం శుక్రవారం తెలిపింది. ఇప్పటికే సెనెట్‌లో విచారణకు హాజరైన అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై సైనిక చర్య 60 రోజులకు మించి కొనసాగలేదని, కాబట్టి 1973 నాటి చట్టానికి అనుగుణంగా ఆ యుద్ధానికి కాంగ్రెస్ అనుమతి పొందాల్సిన అవసరం లేదని అన్నారు.

**ఈయూ కార్లపై సుంకం 25శాతానికి పెంపు**

తమ దేశంతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాన్ని అమలుచేయని ఐరోపా సమాఖ్య (ఈయూ)పై అదనపు సుంకాలను విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ప్రకటించారు. ఈయూ నుంచి అమెరికాకు ఎగుమతయ్యే కార్లు, ట్రక్కులపై సుంకాన్ని 25 శాతానికి పెంచుతున్నట్లు వెల్లడించారు.

## విశాఖ ఉక్కుకు మరో భారీ ఊరట.. రూ. 8,097 కోట్ల అదనపు ప్యాకేజీకి కేంద్రం సిద్ధం!

ఇప్పటికే తొలి దశలో రూ. 11,440 కోట్ల ప్యాకేజీ అందించిన కేంద్రం

రెండో దశ ప్యాకేజీ ఫైల్ ను ఇప్పటికే క్లియర్ చేసిన కుమారస్వామి

విశాఖ ప్లాంట్ లో గణనీయంగా పెరిగిన ఉత్పత్తి, అమ్మకాలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 01)




ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కి, ప్రస్తుతం నిలకడగా కొనసాగుతున్న విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రెండో విడత ఆర్థిక ప్యాకేజీని ప్రకటించనుంది. గత ఏడాది అందించిన రూ. 11,440 కోట్ల సాయానికి అదనంగా, ఇప్పుడు మరో రూ. 8,097 కోట్ల ఆర్థిక సాయం అందించేందుకు ▶మిగతా 2లో

## అవకాశాలున్న జిల్లాగా శ్రీకాకుళాన్ని మారుస్తాం: కేంద్రమంత్రి రామ్మోహన్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 01)

వెనుకబడిన జిల్లాగా కాదు.. అవకాశాలున్న జిల్లాగా శ్రీకాకుళాన్ని మారుస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో ఆయన శుక్రవారం పర్యటించి పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సోంపేట మండలం ఎర్రముక్కాంలో మత్స్య సాగరమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చరిత్రలో నిలిచిపోయేలా మత్స్య సాగరమాల రూపకల్పన చేసినట్లు చెప్పారు. మూలపేట పోర్టు అనుసంధానంగా అనేక పరిశ్రమలు తెస్తున్నామని చెప్పారు.



## వైసీపీ అధినేతకు మానసిక సమస్య ఉంది

మేడే కార్యక్రమం వేదికగా వైసీపీపై సీఎం తీవ్ర విమర్శలు

అది వైసీపీ కాదు గొడ్డలి పార్టీ అని ఎద్దేవా

ఎన్నికల హామీ మేరకు విద్యుత్ ఛార్జీల తగ్గింపు

పవన్, లోకేష్‌ల పనితీరుపై సీఎం ప్రశంసలు

ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజల నుంచే నివేదికలు స్వీకరిస్తామని ప్రకటన

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 01)



అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా కృష్ణా జిల్లా పమిడిముక్కలలో ఏర్పాటు చేసిన 'ప్రజా వేదిక' సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ఉన్నది వైసీపీ కాదని, అదో గొడ్డలి పార్టీ అని సంచలన వ్యాఖ్యలు చేశారు. నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులు రాజకీయాలకు పనికిరారని, వైసీపీ అధినేతకు మానసిక సమస్యలు ఉన్నాయని తీవ్రంగా విమర్శించారు. తాము ప్రజాధనంతో నిర్మించిన ప్రజావేదికను రెండు గంటల్లో కూల్చివేయడమే వారి విధ్వంసకర మనస్తత్వానికి నిదర్శనమని ఆరోపించారు. తాము రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తే, ఆ పార్టీ అధికారంలోకి వచ్చి విధ్వంసం సృష్టించిందని మండిపడ్డారు.గడచిన 22 నెలలుగా తమ కూటమి ప్రభుత్వం.. గత పాలనలో ధ్వంసమైన వ్యవస్థలను పునర్నిర్మిస్తూ ఏపీకి పునర్వైభవం తెచ్చేందుకు కృషి చేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తున్నామని, భవిష్యత్తులో ఎట్టి పరిస్థితుల్లోనూ ఛార్జీలు పెంచబోమని మరోసారి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రజలపై ▶మిగతా 2లో

## పోలవరం ప్రాజెక్టుపై జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావు సమీక్ష

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 01)




పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రక్రియను వేగంగా పూర్తి చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావు సమీక్ష నిర్వహించారు. రాష్ట్రం నుంచి సీఎస్ సాయి ప్రసాద్, పలువురు అధికారులు పాల్గొన్నారు. పోలవరం పునరావాస కార్యక్రమాలు పూర్తి చేయడంపైనా ఆయన సమీక్షిస్తున్నారు. ఎగువ రాష్ట్రాల అభ్యంతరాలు, వాటితో సమన్వయం వంటి అంశాలపై చర్చిస్తున్నట్లు సమాచారం. రెండో దశ భూసేకరణ, పునరావాస ప్యాకేజీ అమలుపైనా చర్చిస్తున్నట్లు తెలిసింది. ప్రాజెక్టును 45.72 మీటర్ల ఎత్తులో 194.6 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించే అంశంపై చర్చిస్తున్నారు. భద్రాచలం ముంపుపై వస్తున్న అభ్యంతరాలపైనా చర్చిస్తున్నట్లు సమాచారం.

## మొదటి పేజీ తరువాయి

# మరో 4 ఈఎస్ఐ ఆసుపత్రులు

ఇది చూశాక రిలయన్స్ జియో రూ.1.70 లక్షల కోట్లు పెడతామని ముందుకొచ్చింది. కష్టజీవులకు చేతినిండా పని ఉంటోంది. లక్ష మందికి నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. నిర్మాణ రంగ కార్మికుడి కుమార్తె వివాహానికి రూ.25 వేలు ఇస్తాం. పిల్లలు పుడితే.. అతని భార్య, కుమార్తెకు రూ.20వేలు ఇస్తాం. ఎవరైనా చనిపోతే రూ.80 వేలు ఇస్తాం.

**పింఛన్ల పంపిణీపై 93 శాతం సంతృప్తి**

నేను ఒక టీం లీడర్‌ను. జట్టులో సభ్యులంతా సరిగా పనిచేస్తేనే నేను విజయం సాధించినట్టు. నా టీంలోని మహిళా అధికారి కరుణ.. ప్రతి నెలా 1న 1.66 లక్షల మంది ఉద్యోగులతో ఒక్క రూపాయి అవినీతి లేకుండా పింఛన్లు సరిగా ఇవ్వగలుగుతున్నారు. పింఛన్ల పంపిణీ బాగుందని అత్యధికంగా 93 శాతం సంతృప్తి స్థాయి వచ్చింది.

కృష్ణా జిల్లా పమిడిముక్కలలో అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు అక్కడి చిన్నారులు, అంగన్‌వాడీ సిబ్బందితో ముచ్చటించారు. వారితో ఇలా ఫొటో దిగారు

**33 శాతం రిజర్వేషన్లు సాధించి తీరతాం**

మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను ఇప్పుడు అడ్డుకున్నా.. తప్పకుండా భవిష్యత్తులో సాధించి తీరతాం. ఆడబిడ్డలు ఎక్కువ మంది ఉంటే.. చట్టసభలకే శోభ వస్తుంది. అన్ని రంగాల్లోనూ మహిళలు రాణించాలి. డ్వాక్రా మహిళలు ఇప్పుడు రూ.28 వేల కోట్లను కార్పస్ సేవింగ్స్‌గా పెట్టుకున్నారు. గత ఏడాది లక్ష మందితో ఎంఎస్ఎంఈలు పెట్టించాం. ఈ ఏడాది ఐదు లక్షల మందితో పెట్టిస్తాం.

**డిసెంబర్ నాటికి బందరు పోర్టు పూర్తి**

2028లో వచ్చే కృష్ణా పుష్కరాలకు శాశ్వతంగా నీటి ఎద్దడి లేకుండా చేస్తాం. బందరుపోర్టు పనులు 57 శాతం పూర్తయ్యాయి. వచ్చే డిసెంబర్ నాటికి పనులు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టాను. భారత్‌మాల పథకంలో భాగంగా మచిలీపట్నం బైపాస్, విజయవాడ-మచిలీపట్నం రహదారులు ఆరు లేన్లుగా విస్తరణ జరుగుతున్నాయి.

**ఉత్తమ కార్మికులకు సీఎం చేతుల మీదుగా శ్రమశక్తి పురస్కారాలు**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా.. అత్యుత్తమ సేవలు అందించిన కార్మికులు, యాజమాన్యాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా శ్రమశక్తి పురస్కారాలను అందజేశారు.

# వైసీపీ అధినేతకు మానసిక సమస్య ఉంది

ఏకంగా 9 సార్లు విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపిందని ఆయన గుర్తుచేశారు. తమ ప్రజా ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా పనిచేస్తోందని, ప్రజలిచ్చే సహకారమే తమకు పెద్ద శక్తి అని అన్నారు.కూటమి ప్రభుత్వంలో భాగస్వాముల పనితీరును సీఎం అభినందించారు. పంచాయతీరాజ్‌లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ మార్పులు తీసుకొచ్చారని, విద్యా వ్యవస్థలో మంత్రి నారా లోకేష్ సంస్కరణలు అమలు చేసి పదో తరగతిలో విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించేలా చేశారని ప్రశంసించారు. ఇక నుంచి ప్రతి సమావేశంలోనూ ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజల నుంచి నేరుగా సమాచారం తీసుకుంటానని కీలక ప్రకటన చేశారు. తాను టీమ్ లీడర్‌గా ఉన్నానని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా పనిచేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని హితవు పలికారు.

అంతకుముందు, ముఖ్యమంత్రి చేతుల మీదుగా అత్యుత్తమ సేవలు అందించిన కార్మికులకు, ఉత్తమ యాజమాన్యాలకు శ్రమశక్తి పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఎంపీ బాలశౌరి తదితరులు పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరులో ఎల్‌వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 01)

కృష్ణా జిల్లా ప్రజలకు అత్యాధునిక కంటి వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు గుడ్లవల్లేరులో నూతనంగా నిర్మించిన ఎల్వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం ప్రారంభించారు. తన జిల్లా పర్యటనలో భాగంగా ఆయన ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ ప్రారంభోత్సవంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కూడా పాల్గొన్నారు.దాతల సహాయంతో సుమారు రూ.7 కోట్ల వ్యయంతో ఈ ఆసుపత్రిని నిర్మించారు. గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల సమీపంలోని పెంజేంద్ర రోడ్డులో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులతో కలిసి ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. అక్కడి సౌకర్యాలు, వైద్య పరికరాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

ఈ ఆసుపత్రి నిర్మాణానికి అవసరమైన ఎకరం భూమిని, నిర్మాణ ఖర్చులను దాతలైన జాస్తి సుబ్బారావు, పోలవరపు సత్యనారాయణరావు కుటుంబాలు అందించాయి. కృష్ణా జిల్లా, పరిసర ప్రాంతాల ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన కంటి వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ ఆసుపత్రిని నెలకొల్పారు. ఈ కేంద్రం ప్రారంభంతో, మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని స్థానికులు భావిస్తున్నారు.

# పవనన్నా... ఇది మనందరి విజయం

విద్యాశాఖలో మంత్రిగా నారా లోకేష్ అమలు చేస్తున్న ప్రణాళికలు ప్రశంసనీయమని, కూటమి ప్రభుత్వ సంస్కరణలతోనే అద్భుత ఫలితాలు వచ్చాయని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఉత్తీర్ణత శాతం సుమారు 4 శాతం పెరిగిందని పవన్ గుర్తుచేశారు.

ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత 72.8 శాతం నుంచి 78.39 శాతానికి పెరగడం శుభపరిణామమన్నారు. మెగా పేరెంట్ టీచర్స్ మీట్, పరీక్షలకు ముందు అమలు చేసిన 100 రోజుల ప్రణాళిక వంటివి సత్ఫలితాలనిచ్చాయని ఆయన వివరించారు. ఈ విజయం వెనుక ఉన్న ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులకు పవన్ అభినందనలు తెలియజేశారు.

# అమరావతికి నిధుల కేటాయింపుపై సజ్జల ఆగ్రహం


ఆయన ఆరోపించారు. సచివాలయ భవనాల గ్లాస్ క్లాడింగ్ వంటి పనుల కోసం రూ. 2,400 కోట్లకు పైగా కేటాయించడమేంటని సజ్జల విస్మయం వ్యక్తం చేశారు. ప్రజాధనాన్ని కేవలం భవనాల అలంకరణకే ఖర్చు చేస్తున్నారని మండిపడ్డారు.ఒకవైపు రాష్ట్రంలో మెడికల్ కాలేజీల నిర్వహణకు నిధులు లేవని చెబుతూ వాటిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగిస్తున్న ప్రభుత్వం, మరోవైపు రాజధాని భవనాల కోసం వేల కోట్లు ఎలా ఖర్చు చేస్తుందని ఆయన ప్రశ్నించారు. అమరావతిని 'భ్రమరావతి'గా అభివర్ణిస్తూ, చంద్రబాబు తన సొంత ప్రయోజనాల కోసం కృష్ణా నదిలా నిధులను అక్కడికి మళ్లిస్తున్నారని ఎద్దేవా చేశారు. భూములు దోచుకునే బరితెగింపు పెరిగిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# విశాఖ ఉక్కుకు మరో భారీ ఊరట.. రూ. 8,097 కోట్ల అదనపు ప్యాకేజీకి కేంద్రం సిద్ధం!

కేంద్ర ఉక్కు శాఖ రంగం సిద్ధం చేసింది.కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఈ ప్యాకేజీకి సంబంధించిన ఫైల్‌ను ఇప్పటికే క్లియర్ చేశారు. ఇప్పటికే ఈ ప్రతిపాదనను ఆర్థిక శాఖ ఆమోదం కోసం పంపించారు. ఆర్థిక శాఖలోని వ్యయ విభాగం దీనికి పచ్చజెండా ఊపిన వెంటనే, ఈ అంశం తుది ఆమోదం కోసం కేంద్ర మంత్రివర్గం ముందుకు వెళ్లనుంది. తొలి దశలో అందించిన సాయం తరహాలోనే, ఈ రూ. 8,097 కోట్లను కూడా ఈక్విటీ రూపంలోనే సమకూర్చాలని కేంద్రం నిర్ణయించింది. దీనివల్ల ప్లాంట్‌పై రుణ భారం పడకుండా, మూలధనం పెరుగుతుంది.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిపిన సంప్రదింపులతో తొలి దశలో రూ. 11,440 కోట్ల ప్యాకేజీ అందింది. ఇందులో రూ. 10,300 కోట్లు ఈక్విటీగా, మిగిలిన రూ. 1,140 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ రుణాల రూపంలో అందాయి. ప్రస్తుతం విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు అందుబాటులోకి రావడంతో కార్యకలాపాలు ఊపందుకున్నాయి. ఉక్కు ఉత్పత్తి, అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. ఈ పురోగతి దీర్ఘకాలం పాటు కొనసాగాలంటే అదనపు నిధుల అవసరం ఉందని గుర్తించిన కేంద్రం, ఈ రెండో దశ ప్యాకేజీ ద్వారా ప్లాంట్‌ను పూర్తిస్థాయి లాభాల బాటలోకి తీసుకురావాలని భావిస్తోంది.

# పెన్షన్‌లు పంపిణీ చేసిన కలెక్టర్ రాజాబాబు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 1)

రాష్ట్ర ప్రభుత్వ సామాజిక భద్రత కింద వృద్ధులకు, దివ్యాంగులకు, ఒంటరి మహిళ, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, ఇతర పింఛన్ల దారులకు మే నెలలో అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పాల్గొన్నారు. శుక్రవారం ఒంగోలు నగరంలోని రాంనగర్ మూడవ లైన్లో అధికారులు, వార్డు సచివాలయ సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ రాజాబాబు, లబ్దిదారులకు పింఛన్ సొమ్ము అందజేసారు. కలెక్టర్ వెంట ఒంగోలు మున్సిపల్ కమీషనర్ రాంభూపాల్‌రెడ్డి, వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు విజ్ఞానాన్ని పెంచుకోవాలి

**విద్యార్థులకు సూచించిన కలెక్టర్ ఎం విజయ సునీత**






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 1)

విద్యార్థులు చదువుతోపాటు విజ్ఞానం, మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత సూచించారు. మార్కాపురం పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం 'కిషోరి వికాసం' కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులతో కలిసి కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుంచి జూన్ 11వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో విద్యార్థినీ విద్యార్థులకు వైద్య ఆరోగ్య, ఐసిడిఎస్, విద్య, సోషల్ వెల్ఫేర్, స్కిల్ డెవలప్మెంట్, మెప్మా శాఖల అధికారులు పలు విషయాలపై అవగాహన కల్పిస్తారన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఎలా ఉండాలి వంటి అంశాలను తెలియజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా కమ్యూనికేషన్ స్కిల్స్, సెల్ఫీ అవేర్నెస్, పోషకాహార ప్రాముఖ్యత, బ్యాంకింగ్ రంగ మెలకువలు, సెక్సువల్ ఎడ్యుకేషన్ పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తారని వివరించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఇన్ఛార్జి పీ డి పద్మావతి, డిఎల్‌డిఓ బాలు నాయక్, ఇన్చార్జి డిఎంహెచ్‌వో రాహుల్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కంచిబాబు, సిఐ అల్తాఫ్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రభుత్వంలో రైతులకు అన్యాయం



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే1)

చంద్రబాబు ప్రభుత్వంలో రాష్ట్రంలోని చిన్న, సన్నకారు రైతులకు అన్యాయం జరుగుతుందని వైఎస్సార్సీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి సిరిగిరి గోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని మాలెపాడు లో శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చిన్న, సన్నకారు, పేద రైతుల అనుభవం సాగులో ఉన్న భూములు పద్ధతి ప్రకారం రిజిస్ట్రేషన్లు జరిగేవి. కాని నేడు చంద్రబాబు ప్రభుత్వంలో గత రెండేళ్లగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా చంద్రబాబు ప్రభుత్వం 2017-18లో 22ఏ గెజిట్ ను ప్రవేశపెట్టి పేదలకు సంబంధించిన అసైన్డ్ భూములను ఈ గెజిట్ పరిధిలోకి తీసుకొచ్చి అమరావతి ప్రాంతంతో పాటు గ్రామాల్లో అక్రమంగా టీడీపీ నాయకులు పేదలను మభ్యపెట్టి నయానో భయానో ఆశ చూపి అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారని విమర్శించారు. 22ఏ గెజిట్లో ఉన్న భూములు అమ్మకపోతే ప్రభుత్వం వెనుకకు తీసుకుంటుందని బెదిరించి పేదలకు చెందిన భూములను కారుచవకగా కొట్టేస్తున్నారన్నారు. అయితే 2019 తరువాత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏర్పడిన క్రమంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లో తప్పుగా నమోదైన భూములను 22ఏ ఫ్రీహోల్డ్ లో పెట్టి వాటితో పాటు గత 20 ఏళ్ల క్రితం పట్టా ఇచ్చిన అసైన్డ్ భూములను కూడా 22ఏ నుంచి తొలగించి పేద రైతులు రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా జీవో జారీచేసి సంబంధిత రికార్డును సీసీఎలికి పంపించారన్నారు. అయితే మళ్లీ 2024లో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తరువాత మరోసారి విచారణ అంటూ గత రెండేళ్లగా పేద రైతులను ఆదుకోకుండా కాలయాపన చేస్తున్నారన్నారు.


# పేదరికం లేని సమాజమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 1)

సూపర్ సిక్స్ పథకం కింద ప్రకటించిన పథకాలను అమలు చేస్తూ పేదరికం లేని సమాజమే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం ఉదయం మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మండలంలోని చెరుకూరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి పండుగ వాతావరణంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో ప్రతి నెలా ఖచ్చితంగా పేదల సేవలో ప్రభుత్వం అనే కార్యక్రమం ద్వారా ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇంతకు ముందు 3 వేల రూపాయలు ఉన్న పెన్షన్‌ని 4 వేల రూపాయలకు పెంచడంతో పాటు విభిన్న ప్రతిభావంతులకు 3 వేల నుండి 6 వేల రూపాయలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి 5 వేల నుండి 10 వేల రూపాయలకు, పక్షవాతం వంటి వ్యాధులతో బాధపడుతూ మంచం మీద నుండి లేవలేని పరిస్థితిలో ఉన్నవారికి 5 వేల నుండి 15 వేల రూపాయలకు పెన్షన్ పెంచడం జరిగిందన్నారు. సూపర్ సిక్స్ పథకం కింద ప్రకటించిన పథకాలను అమలు చేస్తూ పేదరికం లేని సమాజమే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. ఎన్నికల హామీలో బాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీపం - 2 పథకం క్రింద సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తుందన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా సంవత్సరానికి 20 వేల రూపాయలను అందిస్తున్నామన్నారు. ఎంత మంది ఉంటే అంత మంది పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించాలన్నదే ప్రభుత్వం ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశి, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.








ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

02.05.26 శనివారం


## త్రిమూర్తులకు డిఎస్పీలుగా పదోన్నతి

పదోన్నతి పొందిన కరుణాకర్, శ్రీరామ్, రాఘవేంద్ర



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, మే1)

సీఐలుగా పనిచేస్తున్న పాపిశెట్టి కరుణాకర్, వి శ్రీరామ్, కెవి రాఘవేంద్రరావులకు డిప్యూటి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) లుగా పదోన్నతి లభించింది. శుక్రవారం ఈ మేరకు రాష్ట్ర హోం శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరి కార్యాలయం నుండి అధికారికంగా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ ముగ్గురు అధికారులు మార్కాపురం జిల్లాలోని పలు ప్రాంతాల్లో సుధీర్ఘ కాలం పాటు పోలీసు శాఖలో పనిచేశారు. సమర్ధవంతమైన అధికారులుగా మంచి పేరు తెచ్చుకున్నారు. ముఖ్యంగా ప్రజలతో మమేకమై పనిచేయడంతో ఈ ప్రాంతంలో గ్రామ గ్రామాన అన్ని రాజకీయ పార్టీలు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, నాయకులతో పాటు ప్రజలతో క్షేత్ర స్థాయిలో మంచి సన్నిహిత సంబంధాలు కలిగి వుండడం విశేషం. కరుణాకర్ మార్కాపురం రూరల్, బెస్తవారిపేట మండలాల్లో ఎస్ఐగా, మార్కాపురం సీఐగా పనిచేశారు. ట్రైనింగ్ ఎస్ఐ గా మార్కాపురం పట్టణంలో ప్రస్థానాన్ని ప్రారంభించిన శ్రీరామ్ అనంతరం దోర్నాల, మార్కాపురం పట్టణ ఎస్ఐగా, గిద్దలూరు, మార్కాపురం సీఐగా బాధ్యతలను నిర్వర్తించారు. అలాగే రాఘవేంద్రరావు కూడా దోర్నాల, (తరువాయి 4లో...)

# గ్రామస్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారానికే పల్లెనిద్ర

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 1)

గ్రామ స్థాయిలో ప్రజలతో చర్చించి వారి సమస్యలను సత్వరం పరిష్కరించేందుకే ' పల్లెనిద్ర ' కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. శుక్రవారం ఆయన కొత్తపట్నం మండలంలోని కె పల్లెపాలెం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావుతో కలిసి గ్రామస్తులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు ప్రస్తావించిన సమస్యలను ఓపికతో విని వాటి పరిష్కారానికి అప్పటికప్పుడే అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన అంశంగా ప్రభుత్వం దృష్టి సారించిందని, జిల్లా అధికార యంత్రాంగము కూడా ఈ దిశగా చర్యలను వేగవంతం చేసిందన్నారు. ' మీకోసం ' కార్యక్రమంలో ప్రజలు ప్రస్తావించిన సమస్యలను పరిష్కరిస్తున్నామని, మరోవైపు క్షేత్రస్థాయిలో పర్యటించడం ద్వారా ప్రజలతో మమేకమై వారి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే ' పల్లెనిద్ర ' కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. తనతోపాటు జిల్లా అధికారులు కూడా మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకునేలా వారికి దిశా నిర్దేశం చేసినట్లు చెప్పారు.







**గ్రామ సమస్యలు ఇవీ...**

ఈతముక్కల గ్రామంలో బకింగ్ హామ్ కాలువపై వంతెన శిథిలావస్థకు చేరింది. దీని స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మించాలి. పల్లెపాలేనికి వస్తున్న రోడ్డులో బకింగ్ హామ్ కెనాల్ పైన నిర్మించిన బ్రిడ్జి వద్ద రోడ్డు సైడ్ బ్యారియర్స్ నిర్మించాలి. స్థానిక మత్స్యకార కుటుంబాల్లోని యువత చదువుకున్నప్పటికీ తగిన నైపుణ్యం లేక నిరుద్యోగులుగా ఉన్నారు. వీరికి తగిన శిక్షణ ఇప్పించి రామాయపట్నం పోర్టులో ఉద్యోగాలు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలి. మత్స్యకారుల బోట్లుకు సబ్సిడీ ఆయిల్ సక్రమంగా ఇవ్వాలి. తమిళనాడు జాలర్లు మన సముద్ర జలాల్లో చేపల వేట చేయకుండా గస్తీ కోసం ప్రకాశం జిల్లాకు కూడా ప్రభుత్వం ఒక బోటు కేటాయించేలా చర్యలు తీసుకోవాలి. స్థానికంగా ఫిషింగ్ హార్బర్ త్వరగా ఏర్పాటుచేసి యువతకు ఉద్యోగాలు కల్పించాలి. కొత్తపట్నం నుంచి ఒంగోలుకు వెళ్తున్న బస్సును డిపో వరకూ పొడిగించాలి. మడనూరు పట్టపుపాలానికి సి.సి.రోడ్డు నిర్మించాలి. పల్లెపాలెంలో అర్హులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. సుమారు 1250 మందికి కావాలి. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములపై ప్రభుత్వానికి నివేదించాలి.


**అర్జీలు ఇలా పరిష్కారం....**

తమ అర్జీలపై అధికారులు సత్వరమే స్పందించి పరిష్కరించిన తీరును కూడా స్థానికులు ఈ కార్యక్రమంలో వివరించారు. మత్స్యకార కుటుంబానికి చెందిన నాకు పెన్షన్ మంజూరు చేయాలని పెట్టుకున్న అర్జీని అధికారులు పరిష్కరించి పెన్షన్ మంజూరు చేయించినట్లు పి పరమేశ్వరరావు (కె.పల్లెపాలెం) తెలిపారు. భూమి ఆన్లైన్ చేయాలంటూ తాను పెట్టుకున్న అర్జీని అధికారులు పరిష్కరించినట్లు ఆర్ చలపతి (గుండమాల) చెప్పారు. తన అర్జీని అధికారులు పరిశీలించి వితంతు కోటాలో పెన్షన్ మంజూరు చేయించినట్లు బంగారమ్మ (కె పల్లెపాలెం) తెలిపారు. (తరువాయి 4లో...)

## నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు తరచూ జాబ్ మేళాలు నిర్వహిస్తాం

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే1)

నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు తరచూ జాబ్ మేళాలు నిర్వహిస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ ఎంఎన్‌సీ కంపెనీ అయిన

4

## జనగణన విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ విజయ సునీత





(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, మే 1)

నేటి నుంచి ఈ నెల 31వ తేదీ వరకు నిర్వహించనున్న జన గణన ఇంటింటి సర్వేను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత తెలిపారు. పెద్దారవీడు మండలం కొత్తపల్లి గ్రామంలో జరుగుతున్న ఇంటింటి సర్వేను శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలకు పలు విషయాలను సూచించారు. జనగణలో భాగంగా ఎన్యూమరేటర్లు మీ ఇంటి వద్దకు వస్తారని మొబైల్ యాప్‌లో మీ ఇంటి సర్వే చేస్తారని వారు అడిగిన వివరాలు తెలియజేసి సహకరించాలని తెలిపారు. అంతకు ముందు దేవరాజు గట్టు గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పింఛన్లను సకాలంలో లబ్ధిదారులకు అందజేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు ఎంపీడీవో జాన్ సుందర్, తాహసిల్దార్ రామకృష్ణ, ఇంత సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం మండలంలోని శివాపురం గ్రామం వెళ్లి అక్కడ జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. (తరువాయి 4లో...)

## గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత

గ్రామాల అభివృద్ధిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ

మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



4

(షణ్ముఖ వెలుగు, కొండపి, మే 1)

గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంపుకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధుల ద్వారా అందించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర రిక్షాలు, చెత్త

## బస్సు ప్రమాద మృతులకు నగదు చెక్కులు పంపిణీ

### ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే1)

ఈ ఏడాది మార్చి 26 ఉదయం సుమారు 5.45 గంటల నుండి 6.30 గంటల మధ్య మార్కాపురం జిల్లా, రాయవరం గ్రామం సమీపంలో గల స్లాబ్ క్వారీల వద్ద బస్సు టిప్పర్ లారీతో ఢీకొనడంతో బస్సులోని డీజిల్ ట్యాంక్ పేలిపోయి, రెండు వాహనాలు మంటల్లో చిక్కుకున్నాయి. అధికారిక నివేదికల ప్రకారం కనిగిరి నియోజకవర్గంలో 6 మంది సజీవ దహనమై మృతి చెందగా, 14 మంది గాయపడ్డారు. గాయపడిన వారికి రూ.2 లక్షలు, మృతుల కుటుంబ సభ్యులకు రూ.5లక్షలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహాయార్ధం ఆర్థిక

4



# త్రిమూర్తులకు డిఎస్పీలుగా పదోన్నతి

దర్శి, మార్కాపురం పట్టణ ఎస్ఐగా, సీఐగా బాధ్యతలను నిర్వర్తించారు. గతంలో ఈ ముగ్గురు అధికారులు మార్కాపురం జిల్లాలో గతంలో నెలకొన్న సంక్లిష్ట పరిస్థితుల నేపథ్యంలో శాంతి భద్రతలను కాపాడే విషయంలో ఎంతో సమర్థవంతంగా పనిచేశారనే గుర్తింపు ప్రజల్లో వుంది. ఆయా సందర్భాల్లో వాళ్ళు ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం నుంచి ప్రశంస పత్రాలు కూడా అందుకున్నారు. ప్రస్తుతం కరుణాకర్ గుంటూరు జిల్లాలో రైల్వే శాఖలో సిఐ గాను, వి శ్రీరామ్ ఇంటలిజెన్స్ సీఐగా, కెవి రాఘవేంద్రరావు స్పెషల్ బ్రాంచి సీఐగా ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో విధులను నిర్వర్తిస్తున్నారు. ఈ ముగ్గరికి డీఎస్పీలుగా ఎప్పుడో పదోన్నతి రావాల్సి వుంది. వివిధ కారణాల వల్ల చాల ఆలస్యంగా వచ్చింది. ఏది ఏమైనప్పటికీ ఇప్పటికైనా ఈ త్రిమూర్తులకు డిఎస్పీ లుగా పదోన్నతి లభించడంతో మార్కాపురం జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బస్సు ప్రమాద మృతులకు నగదు చెక్కులు పంపిణీ

సాయం అందించడానికి చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరశింహారెడ్డి, జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు కలిసి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రభాకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు. మృతి చెందిన వారిలో ఉప్పు రమాదేవి, తమ్మిశెట్టి జ్యోతి అలియాస్ రుక్మిణి, తమ్మిశెట్టి పిచ్చమ్మ, గొబిదేశి నాగ చైత్ర అలియాస్ నర్సింగ్ చైత్ర, దేవండ్ల రామయ్య, పొదిలి మహేంద్ర ఉన్నారు. గాయపడిన వారిలో కుమ్మరకుంట అబ్రహాం, రామచంద్రపు ప్రవీణ్, నూనె జేమ్స్, మైలారి చిట్టి బాబు, పుట్లూరి మహేంద్రరెడ్డి, అడ్డంకి మనోహర్, పాండెం యువరాజు, కోల బాలరాజు, తమ్మిశెట్టి తిరుపాలు, ఉప్పు మనోహర్, డబ్బుకొట్టు శ్రీహరి, బత్తుల మౌనిక, రెగులగడ్డ మనోహర్‌రావు, బత్తుల లక్ష్మీ కుమారి లు ఉన్నారు.

# గ్రామస్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారానికే పల్లెనిద్ర




మెరుగైన జీవనోపాధి కోసం స్వయం సహాయక సంఘంలో ఉన్న తనకు అధికారులు బ్యాంకు రుణం మంజూరు చేయించినట్లు పి శ్రావణి కుమారి (ఈతముక్కల) వెల్లడించారు. స్వయం సహాయక సంఘ సభ్యురాలు అయిన తాను కుటుంబ పోషణకు మెరుగైన ఆదాయం లభించేలా ఫుడ్ కోర్టు పెట్టుకునేందుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసిందని కె హరిణి (రంగాయపాలెం) చెప్పారు. గ్రామస్తులు ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి తక్షణమే దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని, అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ పల్లెనిద్ర చక్కని కార్యక్రమం అని వ్యాఖ్యానించారు. స్థానికులు ప్రస్తావించిన సమస్యలను పరిష్కరించడంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కె పల్లెపాలెం కూడా ఉత్తమ గ్రామపంచాయతీగా ఎదిగే స్థాయికి అభివృద్ధి చెందాలన్నారు. స్థానికులకు నైపుణ్యం కల్పించేందుకు త్వరలోనే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు అందుబాటులోకి వస్తాయన్నారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు మాట్లాడుతూ ఉన్నత స్థాయి అధికార యంత్రాంగం ప్రజల్లోకి రావడం మంచి పరిణామం అన్నారు. స్థానిక రెవెన్యూ, మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి అధికారులు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మత్స్యకార కుటుంబాల్లో తండ్రితో పాటు ఎదిగిన కొడుకు కూడా వేటకు వెళ్తున్నప్పటికీ ఒకరికే ఆర్థిక సహాయం వస్తోందని స్థానికులు చెప్పగా, పూర్తిస్థాయిలో ఆర్థిక సహాయం లభించేలా విధానపరమైన నిర్ణయం తీసుకునేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వళ్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. ఇక్కడ ఇప్పటికే 6 కోట్ల రూపాయలతో రోడ్లు, రెండు కోట్ల రూపాయలతో బిల్డింగులు మంజూరు చేయించానని తెలిపారు. సెంట్రల్ లైటింగ్ సిస్టం కూడా త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, డిపిఓ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆర్. వెంకట్రావు పాల్గొన్నారు. కాగా, వివిధ శాఖల జిల్లా అధికారులు ఉదయం తమకు కేటాయించిన గ్రామాలలో పర్యటించి, ప్రజలు ప్రస్తావించిన సమస్యలను ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పెండింగ్ లోని ఇళ్లనిర్మాణం, సిమెంట్ రోడ్డు, ఇళ్ల స్థలాలు, స్మశాన స్థలం కేటాయింపు, నీటి వనరుల వద్ద అపరిశుభ్రత, ఆక్వాకల్చర్ కు సబ్సిడీ కరెంట్, రెవెన్యూ కు సంబంధించి ఆన్లైన్ సమస్యలను ప్రస్తావించినట్లు తెలిపారు. వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# జనగణన విజయవంతం చేయాలి







## నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు
# తరచూ జాబ్ మేళాలు నిర్వహిస్తాం




జీఈ హెల్త్ కేర్ ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఈ సందర్భంగా 91 మంది ఐటిఐ, డిప్లమో, ఇంజనీరింగ్ నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు విచ్చేశారు. వారిలో జీఈ హెల్త్ కేర్ సంంస్థ వారు వారికి ఇంటర్వ్యూ నిర్వహించి 52 మంది అభ్యర్థులకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఇంజనీరింగ్ చదివిన మరో 10 మంది అభ్యర్థులు రెండవ రౌండ్‌కు సెలెక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన మన ప్రాంతంలో నిరుద్యోగ సమస్య కొంత ఎక్కువగా ఉందని దాన్ని పోగొట్టడానికి ఈ జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామన్నారు.

గత నెల 20వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన జాబ్ మేళాలో 900కు పైగా ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఈ రోజు ఐటిఐ, డిప్లమో ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు 90 మందికి పైగా అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి 52 మంది సెలెక్ట్ అయ్యారన్నారు. ఇదే విధంగా తరచూ జాబ్ మేళాలు నిర్వహించి ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య పోగొట్టడానికి ప్రయత్నిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ, ఇతర నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

సేకరణ డబ్బాలు కొండపి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ గ్రామాల్లో నూరు శాతం చెత్త సేకరణ జరగాలన్నారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్ లో ప్రజలంతా భాగస్వామ్యం కావాలి. చెత్తపై పన్ను వేసి జగన్ ప్రజలను వేధిస్తే సీఎం చంద్రబాబు చెత్త నుంచి సంపద సృష్టిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి 20 నెలల పాలలలోనే గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. గ్రామాల అభివృద్ధిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారని మంత్రి స్వామి అన్నారు.





# ప్రతి పేద కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా వుంటుంది

**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మే1)**



పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ద్వారా పెన్షన్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఒగా శుక్రవారం పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు చిన్నగంజాం మండలం సోపిరాల, చిన్నగంజాం గ్రామంల్లో పర్చూరు నియోజకవర్గ టిఎన్‌టిసి అధ్యక్షుడు నరహరి శ్రీనివాసరావు,చిన్నగంజాం గ్రామపంచాయతీ 276 బూత్ కన్వీనర్ మోటుమర్రి రామసుబ్బారావు, బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధ అబ్దుల్ కలాం ఆజాద్ అధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమన్ని అధికారులతో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సందు శ్రీనివాసరావు, తుమ్మలపెంట జయరావు, యేసు నారాయణ, మోటుమర్రి రామసుబ్బారావు, చింతకుంపల పిఏసిఎస్ కమిటీ డైరెక్టర్ సందు శ్రీనివాసరావు, మండల వాణిజ్య విభాగ అధ్యక్షులు కోటా శివరామకృష్ణ, పల్లపోలు శ్రీనివాసరావు, గంటా నరసింహారావు, చిన్నగంజాం గ్రామపంచాయతీ ఇంచార్జ్ సెక్రెటరీ సుధీర్ , బిల్ కలెక్టర్ మాణిక్యరావు, మహిళా పోలీస్ మీనాక్షి, సచివాలయం వెల్ఫేర్ చిరంజీవి, కుసుమ కుమారితో కలసి ఫించన్లు పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి కూటమి ప్రభుత్వము అండగా ఉంటుందని అన్నారు.

# యూటీఎఫ్ కార్యాలయంలో మేడే







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే1)**

యుటిఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ హై అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి, జిల్లా సీనియర్ కామ్రేడ్ డి వీరాంజనేయులు హాజరై మాట్లాడారు. నేడు కేంద్ర ప్రభుత్వం ఆనాడు ఎనిమిది గంటల పని విధానం కోసం అనేకమంది పోరాట యోధులు ప్రాణాలుబలిదానం చేసిన తరువాత ఉద్యోగులు, కార్మికుల అందరికోసం 8 గంటలు పని విధానాన్ని తీసుకొని వచ్చినారు నేడు కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ల ను కొత్తగా తీసుకొ వచ్చి రోజుకు 10 నుండి 15 గంటల వరకు కార్మికుల చేత పనిచేయిస్తున్నారు. మహిళలకు భద్రతా లేకుండా నైట్ షిఫ్ట్ డ్యూటీలను అమలు చేయాలని చూడటం చాలా దుర్మార్గమని తెలియజేశారు. సంఘాలు పెట్టుకోవడానికి కనీసం 10% ఉద్యోగులు హాజరు కావాలని, అలాంటి సందర్భంలో మాత్రమే సంఘానికి అనుమతిస్తారని ప్రపంచ బ్యాంకు అనుకూలంగా 4 యాక్ట్ తయారు చేసి ఉద్యోగులకు పెన్షన్ లేకుండా చేశారన్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐఎల్ఓ కన్వెల్ వన్ తీర్మానానికి వైలెట్ రోజుకి 9 నుండి 12 గంటలకు పని విధానం తీసుకువచ్చారని, కనీసం 300 మంది ఉద్యోగులు ఉన్న కంపెనీ ఎవరికి నోటీసులు ఇవ్వకుండా కంపెనీ మూసి మూసివేయొచ్చు అని మొత్తం లేబర్ కోడ్ తెలియజేస్తున్నారు. బీడీ కార్మికులు,మైనింగ్, బిల్డింగ్ లో పనిచేసే కార్మికుల కోసం 1% సెస్ కార్మికుల సంక్షేమం కోసం ఉపయోగించాలని ఈ అంశము కొత్త లేబర్ కోడ్ లో లేదని తెలియజేశారు. పదవ తేదీ లోపు జీతము ఇవ్వని పక్షంలో యాజమాన్యం మీద కేసు పెట్టవచ్చని మొదలు అంశాలు లేవు. సెక్షన్ అథారిటీ గల ఇన్స్పెక్షన్ చేసే అధికారిని నియమించబడలేదు అలాంటి సందర్భంలో ఫ్యాటల్ యాక్సిడెంట్లు ఎక్కువ జరగటానికి అవకాశాలు ఉన్నాయి. కొత్త లేబర్ కోడ్ విధానంలో ఉద్యోగి టేక్ హోమ్ శాలరీ తగ్గిపోతుంది కారణం ఎక్కువ ప్రభుత్వ డిడక్షన్ సేవింగ్స్ కు ఉంచాలి అని లేబర్ కోడ్ తెలియజేస్తుంది. నష్టపరిహార చట్టం 6 నెలల వరకు కేసు పెట్టుకోవడానికి అవకాశం ఉంటుంది దాని వలన నష్టం పోయిన కార్మికుని కుటుంబానికి ఆర్థిక నష్టం వాటిల్లుతుంది. రాష్ట్ర కార్యదర్శి ఎస్ రవి, జిల్లా సహ అధ్యక్షులు, వై వెంకట్రావు, జిల్లా కోశాధికారి ఎన్ చిన్నా స్వామి, ఆల్ ఎంప్లాయ్ రిటైర్డ్ పెన్షనర్స్ నాయకులు జీవి శేషయ్య, తాత వెంకటేశ్వర్లు, సిహెచ్ ఉమామహేశ్వరరావు, చల్లా మురళి, కాట్రగడ్డ నరసింహారావు, సుధాకర్‌రావు, బడితల శేషగిరిశర్మ, ఆర్ నారాయణ, యర్రా శ్రీనివాసులు, కత్తి రాజశేఖర్, గుడివాడ శ్రీను, జి హరిబాబు, బి ఆంజనేయులు, ఏ మాలకొండయ్య, దార్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురం సిఐ అల్తాఫ్ హుస్సేన్‌ను సత్కరించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మే1)**



మార్కాపురం సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అల్తాఫ్ హుస్సేన్‌ను శుక్రవారం తన కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, పొదిలి మేజర్ గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ షేక్ జిలాని భాషలు మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పట్టణంలో నటుకుల శ్రీను కుమార్తె వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వివోఏలకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మే1)**

గ్రామ స్థాయిలో డ్వాక్రా మహిళా సంఘాల కార్యకలాపాలను, డిజిటల్ సేవలను బలోపేతం చేయడంమే లక్ష్యంగా గ్రామ సంఘ సహాయకులకు స్మార్ట్‌ఫోన్ల అందిస్తుందిని ఎపిఎమ్ సుబ్బారావు అన్నారు. శుక్రవారం మండలంలోని వెలుగు డిఆర్డిఏ ఆధ్వర్యంలో మండల సమాఖ్య అధ్యక్షులు శారదమ్మ అధ్యక్షతన ఎపిడిఓ కె ధనలక్ష్మి, ఎపిఎమ్ సుబ్బారావు పర్యవేక్షణలో 45 గ్రామ సంఘ సహాయకులకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి అజాద్, మండల తెదేపా అధ్యక్షుడు పోద వీరయ్య, నరహరి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోద వీరయ్య మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు మహిళా పక్షపాతి అని మహిళ సంక్షేమనికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి మహిళకు వరాలు అందిస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా వివోఏలు పడుతున్న బాధను గమనించి వారికి స్మార్ట్ ఫోన్లు ఇవ్వటం జరిగిందన్నారు. ఏపిఎం సుబ్బారావు మాట్లాడుతూ మండలంలో వున్న 45 మంది వివోఏలకు ఉచితంగా స్మార్ట్ ఫోన్లు అందించనున్నట్లు తెలిపారు. వీటి ద్వారా డ్వాక్రా సంఘాల పనితీరును మరింత మెరుగుపరచడానికి, సాంకేతికతను జోడించడానికి ఇవి ఉపయోగపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి అజాద్, రాఘవయ్య, సందు శీను, ఎన్ శీను, సత్యం, సీసీలు స్వామి, శ్రీలక్ష్మి, మాధవి, వివోఏలు పాల్గొన్నారు.

## మేడే సందర్భంగా సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ, జెండా ఆవిష్కరణలు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే1)**







సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో ఉలవపాడు మండలంలో140 వ మేడే వేడుకలు జయప్రదంగా జరిగాయి. సిఐటియు ఆధ్వర్యంలో ఉదయాన్నే పి టి పి ఫ్యాక్టరీ గేటు వద్ద పి టి పి స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణ, సభ జరిగింది. ఆ యూనియన్ జెండాను యూనియన్ అధ్యక్షులు సవరం శ్రీనువాసులు ఆవిష్కరించారు, ఉలవపాడు ఐసిడిఎస్ ఆఫీసు వద్ద అంగన్వాడి యూనియన్ జెండాను ఆ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సిహెచ్ ఇందిరావతి ఆవిష్కరించింది. సింగరాయకొండ ఆటో స్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన ఆటో వర్కర్స్ యూనియన్ జెండాను ఆ యూనియన్ ఉపాధ్యక్షులు ఏ సూర్యప్రకాష్ ఆవిష్కరించారు. సింగరాయకొండ ఆటో స్టాండ్ వద్ద సిపిఎం జెండాను ఆ పార్టీ ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ ఆవిష్కరించారు. వరిగచేను సంఘం ఎస్టీ కాలనీ వద్ద సిపిఎం జెండాను సిపిఎం ఉలవపాడు శాఖ కార్యదర్శి ఏలూరి నాగార్జున ఆవిష్కరించారు. అనంతరం సింగరాయకొండ ఆటో స్టాండ్ నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జివిబి కుమార్, సిహెచ్ ఇందిరావతి మాట్లాడుతూ 1886లో చికాగొ నగరంలో ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి కార్మికులు రక్త తర్పణ చేసిన ఫలితంగానే ఎర్రజెండా ఏర్పడిందని, నేటికీ 140 ఏండ్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా సామ్రాజ్యవాదం, దేశంలో మతోన్మాదం కార్పొరేట్లురాజ్యమేలుతున్నారని, కార్మికులు సమస్యల నడుమ నలిగిపోతున్నారని పేర్కొన్నారు. ఒకవైపు లేబర్ కోడ్లు తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తే, మరోవైపు పని గంటలను పెంచి కార్మికులపై పని భారం పెంచారని అన్నారు. మే డే స్ఫూర్తితో కార్మికులందరిని సమీకరించి పని గంటల తగ్గింపు కోసం, లేబర్ కోడ్ ల ను రద్దు చేసేంతవరకు, కార్మికుల మెరుగైన జీవితం కోసం పోరాటాలు ఉధృతం చేయాలని, మే డే సందర్భంగా అలాంటి ప్రతిజ్ఞ పూనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి టి పి యూనియన్ నాయకులు గంజి శ్రీనివాసులు, చిలకా. శ్రీను వాసులు, పీ. మస్తాన్ బి, ఎస్టీ జహీర్, ఏ గీత, కోటేశ్వరమ్మ, ఏ రాజారాం, సూర్య ప్రకాష్, చిన్న, ఎస్కే సుల్తాన్, కోదండరాం, పల్లపు సుల్తాన్, భాష, సిపిఎం నాయకులు కొమరగిరి వెంకటేశ్వర్లు, కే శేషమ్మ, దువ్వూరి జాన్, శివకుమార్, కత్తి వెంకటేశ్వర్లు, జువ్వికుంట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో ఆటో వర్కర్స్ చలివేంద్రం ఏర్పాటు చేశారు. మే డే సందర్భంగా మజ్జిగ పులిహోర పంపిణీ చేశారు.

## యూటీఎఫ్ గిద్దలూరు డివిజన్ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు




**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, మే1)**

అంతర్జాతీయ మే డే సందర్భంగా గిద్దలూరు పట్టణంలోని క్లబ్ రోడ్డు లో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి. పిచ్చయ్య అధ్యక్షత వహించి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కు చెందిన పతాకావిష్కరణ చేశారు. అనంతరం మే డే కు సంబంధించిన ఉపన్యాసం చేశారు. కార్మికుడి చెమట చుక్కలోనే దేశ ప్రగతి దాగి ఉందని, శ్రమ జీవుల సేవలే సమాజానికి నిజమైన బలమని తెలిపారు. చెమట చుక్కలతో ప్రపంచాన్ని నిర్మించే కార్మికుడికి మే డే శుభాకాంక్షలు తెలిపారు. మురళీధర్ రెడ్డి మే డే నినాదాలను తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా కార్యదర్శి మాధవి దేవి, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ వేమయ్య, సిపిఎస్ జిల్లా కన్వీనర్ ఆవుల రాజు, గిద్దలూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామచంద్రారెడ్డి, బాల వెంకటేశ్వర్లు, రాచర్ల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రఘురాం, రంగారెడ్డి, కొమరోలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, సీనియర్ నాయకులు జయచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు ఖాదర్, ట్రెజరర్ హరి ప్రసాద్, సభ్యులు పోలయ్య, మస్తాన్, హకీమ్, నాగూర్, చిన్న బాబు, రాఘవేంద్ర, తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

## లాస్యను అభినందించిన ఉపాధ్యాయులు

### విప్పగుంట జెడ్పీ పాఠశాల విద్యార్థినికి సన్మానం




**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే1)**

మండలంలోని విప్పగుంట జెడ్పీ పాఠశాల విద్యార్థిని చొప్పుర లాస్య పదవ తరగతి ఫలితాల్లో 554 మార్కులు సాధించి టాపర్ గా నిలవడంతో ఉపాధ్యాయులు లాస్యను ఆమె తల్లిదండ్రులను శుక్రవారం ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉత్తమ మార్కులు సాధించి పాఠశాల, గ్రామం పేరు నిలబెట్టిన లాస్యను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. భవిష్యత్లో ఉన్నత చదువులు అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంత్రి స్వామి చేతుల మీదుగా

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ పంపిణీ

**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 1)**

మండలంలోని చెరుకూరు గ్రామంలో శుక్రవారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో ఇంటింటికి వెళ్లి స్వయంగా లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరించి వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పెంపు విప్లవతకు మార్పు అని తెలిపారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు లాగా పెట్టుకొని సీఎం చంద్రబాబు ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్థికపరమైన ఇబ్బందులు ఎన్ని ఉన్నా కూడా, గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి వెళ్లినప్పటికీ కూడా ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సామాజిక పెన్షన్లు పెంచామని గుర్తు చేశారు. మండలంలో రెడ్డిపాలెం ఓ వి రోడ్ నుండి చెరుకూరు వరకు బీటీ రోడ్డుకు ఐదు కోట్లు కేటాయించామని త్వరలో పనులు చేపడుతున్నామని తెలిపారు. సంగమేశ్వరం ప్రాజెక్టుకు 163 కోట్లు నిధులు కేటాయించి పనులు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ హేమ వంశీ, కొండపి ఏఎంసీ చైర్మన్ కర్ణ తిరుపతమ్మ, కర్ణ కోటిరెడ్డి, మండల టిడిపి నాయకులు కొండ్రగుంట శ్రీనివాసరావు, మండవ ప్రసాద్, పల్లపోతు ప్రసాద్, గుమ్మల వెంకట్రావు, మండవ మురళీమోహన్, ఆరికట్ల సుబ్బానాయుడు, వడ్డే మాల్యాద్రి, మన్నెం రమణయ్య, నేలపాటి వెంకటేశ్వర్లు, మోరు బోయిన మాల్యాద్రి, గట్టు బోయిన మల్లికార్జున, ఎర్ర నరేంద్ర, పల్లపోతు వెంకట్రావు, జనసేన సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, తిరపతయ్య, రమణారెడ్డి, రాఘవరెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







# పేదల ఇళ్లల్లో పింఛన్ల సంబరం




## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే1)**

కందుకూరు నియోజకవర్గంలో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగలా సాగింది. పింఛన్ నగదును అందుకున్న వృద్ధులు, దివ్యాంగులు, ఇతర లబ్ధిదారులు సంతోషంతో పొంగిపోయారు. కూటమి ప్రభుత్వం, మంచి ప్రభుత్వం అంటూ ఆశీర్వచనాలు అందించారు. శుక్రవారం ఉదయం కందుకూరు మండలం దొండపాడు ఎస్టీ కాలనీకి వెళ్లిన స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్ నగదును చేతికి అందించారు. ఎమ్మెల్యే ప్రభుత్వ సిబ్బంది, పార్టీ నేతలతో కలిసి లబ్ధిదారుల ఇళ్లముంగిటకు వెళ్లారు. ఆప్యాయంగా పలకరించారు. వారి బాగోగులు విచారించారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల సంక్షేమానికి వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని నాగేశ్వరరావు వారికి గుర్తుచేశారు. తమకు అన్ని పథకాలు సక్రమంగా అందుతున్నాయని, పింఛన్లతోపాటు ఉచిత బస్సు ప్రయాణం ఉపయోగంగా ఉందని లబ్ధిదారులు ఎమ్మెల్యేతో అన్నారు. మా మద్దతు కూటమి ప్రభుత్వానికేనని స్పష్టంగా చెప్పారు. కందుకూరు రూరల్ గ్రామాలకు రెండు మూడు నెలల్లో రామతీర్థం జలాలు రాబోతున్నాయని ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్థానికులకు తెలియజేశారు. 19 కోట్ల రూపాయలతో చేపడుతున్న ఈ పథకం పూర్తయితే, మండల పరిధిలోని గ్రామాలకు తాగునీటి ఇబ్బందులన్నీ తొలగిపోతాయని చెప్పారు. కాలనీలో ప్రతి ఇంటి ఆవరణలో, బజార్ల వెంబడి పెద్ద సంఖ్యలో ఉన్న చెట్లను చూసి ఎమ్మెల్యే నాగేశ్వరరావు సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ఇలా పచ్చదనాన్ని పెంపొందించేందుకు శ్రద్ధ చూపాలని, అందుకు తగినట్లుగా గ్రామస్తులను ప్రోత్సహించాలని నేతలు, అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, గ్రామపార్టీ అధ్యక్షుడు సూరే వినోద్ రెడ్డి, పార్టీ నాయకులు బుస్సారెడ్డి వెంకటరెడ్డి, గుండాల గోపాల్ రెడ్డి, దారుకుమల్లి రామకృష్ణారెడ్డి, వంకదారి శ్రీను, రామాల శ్రీనివాసులు రెడ్డి, ఆవుల హజరత్తయ్య, గోనుగుంట వీరబ్రహ్మం, పోలంరెడ్డి హరినారాయణ రెడ్డి, శివప్రసాదరెడ్డి, దార్ల మాల్యాద్రి, కొమరగిరి శంకరయ్య, దార్ల మహేంద్రబాబు, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్, క్లస్టర్ ఇంచార్జ్ గొంది నర్సింగరావు, రావుల రవి, సూరం చిరంజీవిరెడ్డి, తల్లపనేని రవి, తదితరులు పాల్గొన్నారు.



## వై వి సుబ్బారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే కదిరి



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే1)**

రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డికి కనిగిరి మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని ఆయన ఆకాంక్షచారు.

## మేడే సందర్భంగా ఎలక్ట్రిసిటీ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే1)**

స్థానిక విద్యుత్ స్టేషన్ సమీపంలో శుక్రవారం ఎలక్ట్రిసిటీ ఎంప్లాయ్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్ డీఏలను వెంటనే రిలీజ్ చేయాలని, పిఆర్సి కమిటీని కాన్స్టిట్యూట్ చేయాలని, ఈపీఎస్ టు జిపిఎస్ విద్యుత్ రంగంలో ప్రభుత్వ ఉద్యోగుల ప్రకారం అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డివిజన్ ప్రెసిడెంట్ సిహెచ్ నాగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వీ మనీష్ బాబు, కార్యవర్గ సభ్యులు డివి కిషోర్, దీవి శేషయ్య, జి నరేష్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మేడే వేడుకలు




**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే1)**

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రమైన పొన్నలూరులో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు వినోద్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధనలో మే డే ప్రాముఖ్యతను గురించి తెలిపారు. శ్రమజీవుల ఐక్యతే వారి బలమని, ప్రస్తుత కాలంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తుందని పెట్టుబడుదారులకు అనుకూలంగా చట్టాలు రూపొందిస్తూ వారికి కొమ్ము కాస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంగన్వాడి నాయకురాలు వై సత్యవతి. సిఐటియు నాయకులు పోలమ్మ, మధురవాణి, రాధా, గౌస్య, సుబ్బయ్య ఎంబిటి వాణి, అమ్మాజీ, తదితరులు పాల్గొన్నారు.

## ఏసిబి ట్రాప్లో లైన్మెన్



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే1)**

నెల్లూరు జిల్లా, మనుబోల మండలం కొలనకుదురు గ్రామానికి చెందిన రైతు షకూర్ అహ్మద్ నుండి లక్ష రూపాయలు లంచం తీసుకుంటుండగా విద్యుత్శాఖ లైన్మెన్ రమేష్ను రెడ్ హ్యాండెడ్గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే రొయ్యల గుంటలను కొనుగోలు చేసిన ఫిర్యాదుదారుడు షేక్ సుకుర్ అహ్మద్ తన భార్య అయిన నజీమా పేరును ఆన్లైన్లో ట్రాన్స్ఫర్ చేయడానికి రూ.1.50లక్షలు లంచం డిమాండ్ చేశాడు. దీంతో తొలి విడతలో గుట్టుచప్పుడు కాకుండా రూ.50 వేలు లంచం తీసుకున్నాడు. శుక్రవారం మిగిలిన లక్ష రూపాయలు సబ్ స్టేషన్లో రైతు వద్ద నుండి తీసుకుంటుండగా లైన్మెన్ రమేష్ను ఏసిబి అధికారులు రెడ్హ్యాండెడ్గా పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు.

# శ్రమే శక్తి... ఐక్యతే ఆయుధం!

## కందులాపురం సెంటర్లో ఘనంగా మేడే వేడుకలు

## కార్మిక హక్కుల కోసం గళమెత్తిన సీఐటీయూ

**(షణ్ముఖ వెలుగు, కంభం, మే 1)**

ప్రపంచాన్ని నడిపేది శ్రమ. ఆ శ్రమకు గౌరవం రావాలంటే పోరాటమే మార్గం అనే సందేశంతో మార్కాపురం జిల్లా కంభం మండలం కందులాపురం సెంటర్లో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే)ను సీఐటీయూ ఆధ్వర్యంలో భవననిర్మాణ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అన్వార్ బాషా, కంభం మండలం ప్రధానకార్యదర్శి షేక్. ఖాజావలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎర్రజెండాలు రెపరెపలాడుతున్న వేళ, కార్మికులు ఒక్కటై తమ హక్కుల కోసం గళమెత్తడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సీఐటీయూ జెండా ఆవిష్కరణ అనంతరం కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఐక్యతను చాటిచెప్పారు. నినాదాలతో మార్మోగిన కందులాపురం సెంటర్ ఈ సందర్భంగా కార్మికులు ఒకే స్వరంతో నినదించారు. కార్మికుల ఐక్యత జిందాబాద్ అంటూ 8 గంటల పని హక్కు మా హక్కు. శ్రమకు సముచిత వేతనం ఇవ్వాలి. కార్మికుల దోపిడీ ఆపాలి. అనే నినాదాలతో నినాదాలు కేవలం మాటలు కాదు. శతాబ్దాల పోరాటానికి ప్రతిధ్వనులని నాయకులు పేర్కొన్నారు.



### మేడే-రక్తంతో రాసుకున్న చరిత్ర

మేడే అనేది పండుగ కాదు పోరాటం. 1886 మే 1న అమెరికాలోని చికాగోలో ప్రారంభమైన కార్మిక ఉద్యమం ప్రపంచ చరిత్రను మార్చింది. రోజుకు 12 నుంచి 16 గంటలపాటు పని చేయించడాన్ని వ్యతిరేకిస్తూ "8 గంటల పని" కోసం కార్మికులు వీధుల్లోకి వచ్చారు. మే 4న జరిగిన హేమార్కెట్ సంఘటనలో కార్మికులపై కాల్పులు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. అమాయక కార్మికులు రక్తం చిందించినా, వారి ఆత్మస్థైర్యం ప్రపంచాన్ని కదిలించింది. నాయకులను ఉరిశిక్షలు విధించినా ఉద్యమం ఆగలేదు.

ఆ త్యాగాల ఫలితంగానే ప్రపంచం "8 గంటల పని" అనే హక్కును సాధించింది. 1889లో మే 1ను అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా ప్రకటించారు.

### పోరాట ఫలితాలు-హక్కుల రూపంలో విజయాలు

కార్మికుల త్యాగాల ఫలితంగా ప్రపంచానికి వచ్చిన మార్పులు. రోజుకు 8 గంటల పని, కనీస వేతన చట్టాలు, పని భద్రతా హక్కులు,కార్మిక సంఘాల ఏర్పాటుకు స్వేచ్ఛ, ఓవర్ టైమ్ చెల్లింపులు, విశ్రాంతి, సెలవుల హక్కులు. ఇప్పటికీ పోరాటం ఎందుకు అవసరం? కాలం మారినా పరిస్థితులు పూర్తిగా మారలేదు. కాంట్రాక్ట్ విధానం, తక్కువ వేతనాలు, ఉద్యోగ భద్రత లేకపోవడం, ప్రైవేటీకరణ వంటి సమస్యలు ఇంకా కొనసాగుతున్నాయి. హక్కులు సాధించడం కష్టం. కాపాడుకోవడం ఇంకా కష్టం. అని నాయకులు హెచ్చరించారు.

### నాయకుల గళం-ఐక్యతే మార్గం

ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు, భవననిర్మాణ కార్మికులు మాట్లాడుతూ కార్మికుల ఐక్యతే వారి అసలైన బలమని, శ్రమకు గౌరవం రావాలంటే పోరాటం తప్పదని, ప్రభుత్వాలు కార్మిక అనుకూల విధానాలు తీసుకురావాలని, యువత కూడా ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కందులాపురం సెంటర్లో జరిగిన మేడే వేడుకలు కేవలం కార్యక్రమం కాదు అని ఇది ఒక సందేశంఅని మనకు లభించిన ప్రతి హక్కు వెనుక కార్మికుల త్యాగాలున్నాయని గుర్తు చేస్తూ, భవిష్యత్తులో కూడా కార్మిక సంక్షేమం కోసం ఐక్యంగా పోరాడాలని పాల్గొన్నవారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో భవననిర్మాణ కార్మికసంఘం గౌరవ అధ్యక్షులు సయ్యద్. కొత్తూరు, ఉపాధ్యక్షులు షేక్. మహబూబ్ బాషా, భవననిర్మాణ కార్మికులు, ముఠా పలకరిక్షా కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# బడిపంతుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు ఎప్పుడు?



## కరోనాలో రాష్ట్రంలో 922 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు మృతి

## వెంటనే కారుణ్య నియామకాలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ సైదా

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మే1)**

కరోనా సమయంలో మృత్యువాత పడ్డ ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య ఉద్యోగాల నియమకానికి కరుణ ఎప్పుడు చూపుతారు చంద్రబాబు? రాష్ట్రంలో కరోణతో మరణించిన 922 మంది టీచర్ల కుటుంబాలు కారుణ్య కొలువుల కోసం దాదాపు ఆరు సంవత్సరా లుగా ఎదురుచూస్తున్నారనీ గతంలో జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు కూటమి ప్రభుత్వం టీచర్ల కుటుంబాలపై నిర్దయగా వ్యవహరించడం సబబు కాదనీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ సైదా అన్నారు. 2012లో ప్రభుత్వ విడుదల చేసిన సర్కులర్ ప్రకారం సర్వీస్ లో ఉండి మరణించిన ఉద్యోగుల కుటుంబాల కు కారుణ్య నియామకం కింద ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సి ఉండగా ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహ రించడం సమంజసం కాద నీ రాష్ట్ర మొత్తం మీద 922 మంది ఉపాధ్యాయులు చని పోతే! ఒక్క ఉమ్మడి ప్రకాశం జిల్లా లోని దాదాపు 115 మంది చనిపో యారనీ షేక్ సైదా అన్నారు.ఆ కుటుంబాలను ఆదుకోవల సిన కనీస బాధ్యత రాష్ట్ర ప్రభుత్వా నిదేనని!కారుణ్య నియామకాలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందనీ ఆయన అన్నారు. కుటుంబ యజమాని చనిపోవడం తో ఆ కుటుంబాలు తీవ్ర ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడు తున్నాయని పెళ్లీడుకొచ్చిన పిల్లల పెండ్లిండ్లు ఆగిపోయాయని, వైద్య ఖర్చుల అప్పులతో అల్లాడిపోతున్నా రని, కొంతమంది పిల్లల చదువులు మధ్యలో ఉన్న ఆగిపోయాయని, వృద్ధులైన తల్లిదండ్రుల వైద్య ఖర్చు లకు డబ్బులు లేక ఇబ్బందు లు పడుతున్నారని కావున రాష్ట్ర ప్రభుత్వం స్పందించి త్వరితగతిన కరోనా లో చనిపోయిన 922 మంది జిల్లా పరిషత్ టీచర్లకు కుటుంబాలకు కారుణ్య నియామకలు చేపట్టి ఆదు కోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని ఆయన అన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం పట్టణం, మే1)

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 23వ వార్డులో శివాజీ నగర్ 4వ లైన్‌లో సామాజిక పెన్షన్లు ఇంటింటికి వెళ్లి స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాట కట్టుబడి రూ.3,000ల పెన్షన్ రూ.4,000లకు అధికారంలోకి వచ్చిన తొలి నెలలోనే అమలు చేశామని గుర్తు చేశారు. గత వైసిపి పాలకులు రూ.2,000ల పెన్షన్‌ను అధికారంలోకి వచ్చిన తొలి నెలలోనే అమలు చేస్తామని చెప్పి మాట తప్పి మడమ తిప్పి నాలుగు సంవత్సరాల కాలం వెళ్లబుచ్చారని అన్నారు. ఇచ్చిన మాట కట్టుబడి డీఎస్సీ ద్వారా 16 వేల టీచర్ ఉద్యోగాలు ఇప్పటికే ఇచ్చామని, ప్రైవేట్ కంపెనీలో భాగస్వామ్యంతో దాదాపు 6 లక్షల మందికి ఉద్యోగాలు



ఇచ్చామని గుర్తు చేశారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులు ఖాతాల్లో నేరుగా సంవత్సరానికి రూ.20 వేలు నగదు జమ చేశామని అన్నారు. పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్ ను తిరిగి ప్రారంభించామని గుర్తు చేశారు. ఇచ్చిన పాటకు కట్టుబడి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని అన్నారు. మార్కాపురం ప్రత్యేక జిల్లా ఇస్తామని ఎన్నికల ముందు మన నాయకుడు చంద్రబాబు నాయుడు ప్రకటించి దానిని సైతం అమలు చేసి మార్కాపురం ప్రత్యేక జిల్లా ఇచ్చామని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసి రైతులకు అంకితం ఇస్తామని అన్నారు. ఈ ప్రాంతాన్ని త్వరలోనే హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని తద్వారా రైతులకు, అన్ని వర్గాల వారికి ఎంతో ఆదాయం చేకూరుతుందని అన్నారు. ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, ఏఎంసి ఛైర్మన్ మాలపాటి వెంకట్‌రెడ్డి, ఇతర కూటమి నాయకులు, అధికారులు, పాల్గొన్నారు.

## ఎస్ఐ శివకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విజిబుల్ పోలీసింగ్

(షణ్ముఖ వెలుగు, కంభం, మే1)

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు కంభం ఎస్ఐ శివకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కందులాపురం సెంటర్‌లో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ప్రజల్లో భద్రతాభావం పెంపొందించేందుకు పోలీసులు రోడ్లపై ప్రత్యక్షంగా పర్యవేక్షణ




చేపట్టారు. అలాగే ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆటోలో మైకు పెట్టి కంభం పట్టణంలో సైబర్ నేరాల గురించి ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. అలాగే పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ ద్వారా రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని ప్రజలకు సూచించారు. అలాగే పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, మెసేజీలకు స్పందించవద్దని హెచ్చరించారు. ఎస్సై శివకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రజల సహకారం ఉంటేనే నేరాల నియంత్రణ సాధ్యమని తెలిపారు. ఏవైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొని ప్రజలకు భద్రతా సూచనలు అందించారు. కందులాపురం సెంటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

# కార్మికుల పోరాటా స్ఫూర్తిని ఎత్తి పడదాం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే1)

అమెరికాలోని చికాగో నగరంలో 1886 మే 1న జరిగిన పని గంటల తగ్గింపు కోసం, శాంతియుతంగా ఆందోళన చేస్తున్న కార్మిక వర్గంపై ఆనాటి పెట్టుబడిదారీ వర్గం కాల్పులు జరిపి, దానికి నాయకత్వం వహిస్తున్న నాయకులను ఉరి తీశారు. ఆనాటి కార్మిక వీరుల ప్రాణ త్యాగాలతో, రక్త తర్పణలతో మే డే ఆవిర్భవించిందని, ఆ మేడే పోరాట స్ఫూర్తి తర్వాత జరిగిన ప్రపంచ వ్యాప్తంగా కార్మిక పోరాటాలకు వేదికైందని, అనుగుణంగా భారతదేశంలో కార్మికులు అనేక హక్కులను,చట్టాలను సాధించుకున్నారని. నేడు దేశవ్యాప్తంగా కార్మిక వర్గం అనుభవిస్తున్న కార్మిక చట్టాలు, సదుపాయాలు ఆనాటి అసమానమైన త్యాగాల ద్వారానే వచ్చాయని వాటిని కాపాడుకోవాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చిట్టిపాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ కార్మిక దీక్షా దినం మే డే సందర్భంగా ఒంగోలులోని మాదాల నారాయణస్వామి భవనం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 8 గంటల పని దినం కోసం ప్రాణాలర్పించి, అమరులైన చికాగో కార్మికవర్గానికి విప్లవ జేజేలు తెలియజేస్తూ భారతదేశంలో అధికార మార్పిడి జరిగి 78 సంవత్సరాలు గడిచిన కార్మికులు చట్టాల అములు కోసం, కనీస వేతనాల కోసం, మౌలిక సదుపాయాల




కోసం ఇంకా పోరాడటం దారుణం అన్నారు. మనదేశంలో 90% గా ఉన్న అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం అమలు కావటం లేదన్నారు. సమాన పనికి సమాన వేతనం లేదన్నారు. ప్రమాదకర పని స్థలాలలో భద్రతా తనిఖీలు అసలే లేవన్నారు. వీటిని పరిశీలించాల్సిన కార్మిక శాఖ నేడు యాజమాన్యాల శాఖ గా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు 100 సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను,హక్కులను నేడు కార్పొరేట్ సంస్థలకు తాకట్టుపెడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వము 29 కార్మికుల చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోర్టులను 2016 ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేస్తున్నది. ఇది అమలైన తర్వాత సమ్మెలు చేయటం, యూనియన్‌లు ఏర్పాటు అసాధ్యం అవుతుంది. కనుక కార్మికులు సంఘటితంగా పోరాడి, తన హక్కుల సాధనకు ముందుండాలని చిట్టిపాటి పిలుపునిచ్చారు. అనంతరం రామనగర్ ఒకటవ లైన్ వద్ద చక్కరిక్ష వర్కర్స్ యూనియన్ వారు ఏర్పాటు చేసిన జెండాను ఆ సంస్థ నాయకుడు నారాయణ జెండా ఆవిష్కరించారు. మంగమూరు రోడ్డు చివర గల మర్రిచెట్టు వద్ద ప్రకాశం జిల్లా అపార్ట్మెంట్ వాచ్మెన్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు టి రామకృష్ణ జండా ఆవిష్కరించారు. మర్రిచెట్టు కాలనీలో గల మస్తాన్ ఖాన్ స్మారక విజ్ఞాన కేంద్రంలో వాచ్ మక్లా సంక్షేమ సంఘం జిల్లా సీనియర్ నాయకులు ఉల్లగంటి వెంకటేశ్వర్లు జండా ఆవిష్కరించారు. అనంతరం ప్రకాశం భవన్ ముందు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గారు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన కార్మిక వర్గ పోరాటాలను, వారి విజయాలను ఎత్తిచూపే విచిత్ర ప్రదర్శనను చూపించారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి పద్మ, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు జాలన్న, పిడిఎస్‌యూ రాష్ట్ర నేత రాజశేఖర్, ఐఎఫ్టియు జిల్లా నాయకుడు వి రామ్మోహన్, ఎష్త్ర. మోజెష్ అపార్ట్మెంట్ వాచ్మెన్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు రామకృష్ణ,నరసింహారావు, ఉల్లగంటి వెంకటేశ్వర్లు, తిరుమలరావు, నారాయణ, చక్క రిక్ష వర్కర్స్ యూనియన్ నాయకుడు నారాయణ, నాయకులు అమ్మాజీ, శ్యామ్, అరుణోదయ కళాకారులు మానస, శృతి, రచన, అన్విత, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే ఇంటూరి






(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే1)

తాజాగా విడుదలైన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మంచి ప్రతిభ కనబరిచిన, కందుకూరులోని నారాయణ సంస్థల విద్యార్థులను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం టిడిపి కార్యాలయంలో అభినందించారు. రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన వి శ్రీరామకృష్ణ (598)ను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఇంకా అక్షయ (596), కీర్తన (594), హన్సిక (592), హిమశ్రీ (589)లను ఎమ్మెల్యే సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత చదువుల్లోనూ రాణించి మంచి స్థాయికి చేరుకోవాలని, తల్లిదండ్రులకు, సొంత ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే విద్యార్థులకయి సూచించారు. క్లస్టర్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ అనీస్ భాను, అకాడమిక్ డీన్ జాన్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## చీరాలలో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కొండయ్య, కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, చీరాల, మే1)

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం తెల్లవారుజామునే నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల మున్సిపాలిటీ 2, 3, 4 వార్డుల్లో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ లు పాల్గొని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం జక్కవారివీధిలో సైడ్ డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ 'ప్రతి ఇంట్లో చిరునవ్వు చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల ఒకటో తేదీ పింఛన్లు అందజేస్తున్నాం' అని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లబ్ధులు అందుకోవడానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. చీరాల నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సమస్యల పరిష్కారం కోసం చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. గ్రామాలు, పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, సజ్జ హేమలత, దోగుపర్తి సురేష్, మించాల సాంబశివరావు, పొత్తూరి సుబ్బయ్య, వల్లెపు వేణు, నాగేంద్రమణి, గోలి జగదీష్, పిక్కి నారాయణ, యానాదిరావు తదితర నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనల ఉల్లంఘనదారులపై పోలీసులు ఉక్కుపాదం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే1)

రోడ్డు నిబంధనల ఉల్లంఘనదారులపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారి విషయంలో ఇకపై ఎలాంటి మినహాయింపులు ఉండవని, దొరికితే నేరుగా జైలుకు పంపుతామని ఎస్ఐ సూరెడ్డి రాజేష్ ఘాటుగా హెచ్చరించారు. పెద్ద బస్టాండ్లో వాహన తనిఖీల్లో భాగంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు. కేవలం జరిమానాతో వదిలిపెట్టే రోజులు పోయాయని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికితే కౌన్సెలింగ్‌తో పాటు నేరుగా రిమాండ్‌కు తరలిస్తామని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి, లేని పక్షంలో జరిమానాలు తప్పవు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యత. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్సై రాజేష్ తెలిపారు. కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారత కార్మిక చట్టాల రూపశిల్పి అంబేద్కర్

## అంబేద్కర్ కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తున్న మోడీ, చంద్రబాబు
## అంబేద్కర్ మేడే కార్యక్రమంలో దళిత నేత నీలం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే1)

భారత కార్మిక చట్టాల రూపశిల్పి డాక్టర్ అంబేద్కర్ అని అంబేద్కర్ మే డే సందర్భంగా దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు నీల్, లాల్ నివాళులర్పించారు. అంబేద్కర్ మేడే సందర్భంగా తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నీలం నాగేంద్ర మాట్లాడుతూ కార్మిక వర్గానికి బ్రాహ్మణిజం, క్యాపిటల్ ఇజం, అగర్భ శత్రువులు అని అంబేద్కర్ ఏనాడో చెప్పారన్నారు.. బ్రిటిష్ ప్రభుత్వంలో 1942-46 సంవత్సరాల మధ్య బ్రిటిష్ గవర్నర్ జనరల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్లో లేబర్ కమిషన్ నెంబర్ గా భారతీయ కార్మికుల కోసం అంబేద్కర్ అనేక చట్టాలను పోరాడి సాధించారన్నారు. మొదటిగా1942 వ సంవత్సరం నవంబర్ 27 వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన ఇండియన్ లేబర్ కాన్ఫరెన్సో అప్పటివరకు ఉన్న 14 గంటల పని దినాన్ని ఎనిమిది గంటలకు తగ్గించిన ఘనత బాబాసాహెబ్ అంబేద్కర్ కి దక్కుతుందన్నారు. అలాగే 1948 ఫ్యాక్టరీల చట్టం, కనీస వేతనాలు చట్టం అలాగే కార్మిక మహిళలకు ప్రసూతి చట్టం జీవిత బీమా, ఆరోగ్య భీమా, కార్మికులకు వైద్య చికిత్సల కోసం జూ× ఆసుపత్రిని కూడా ఏర్పరచినది అంబేద్కర్ అని అన్నారు. పురుషులకు స్త్రీలకు సమాన పనికి సమాన వేతనం ఉండాలని పోరాడిన మహిళా కార్మిక పక్షపాతి అంబేద్కర్ అన్నారు. స్టేట్ ఇన్సూరెన్స్ యాక్ట్ 1948 లో ప్రవేశపెట్టి కార్మికులకు అనారోగ్యం ప్రమాదం జరిగితే వైద్య సదుపాయంతో పాటు భృతి వచ్చేలా చేసిన కార్మికల పట్ల కరుణామయుడు అంబేద్కర్ అన్నారు.అనేక చట్టాలను కార్మికుల కోసం సాధించిన కార్మిక సంక్షేమ కిరీట దారి అంబేద్కర్ మాత్రమే అన్నారు. స్వరాజ్యశీ కాంగ్రెస్ జన్మ హక్కు అయితే "సమ్మె " కార్మికుల ప్రాథమిక హక్కు అని1938 లో నే పోరాడిన అంబేద్కర్ గురించి కమ్యూనిస్టు పార్టీలు,కార్మిక సంఘాలు ఎందుకు మాట్లాడటం లేదన్నారు. కమ్యూనిస్టుల మరియు కార్మిక సంఘ కార్యాలయాలలో కార్మిక వర్గ పితామహుడైన అంబేద్కర్ చిత్రపటం ఉంచకపోవడం నివాళులు అర్పించకపోవడం కమ్యూనిస్టు కుల వివక్ష అన్నారు. పెట్టుబడి దారి విధానానికి ప్రత్యామ్నాయం అంబేద్కర్ రూపొందించిన ఆచరణాత్మక సిద్ధాంతం" స్టేట్ సోషలిజం అన్నారు" అంబేద్కర్ చేసిన చట్టాలే భారతీయ కార్మిక వర్గానికి పునాదిరాళ్లు అన్నారు. కార్మికులతో కలసి " ఇండిపెండెంట్ లేబర్ పార్టీ " స్థాపించి కార్మిక వర్గం రాజకీయ అధికారాన్ని చేజిక్కించుకోవాలని పోరాడిన కార్మిక వర్గ రాజకీయ దార్శనికుడు అంబేద్కర్ అన్నారు. కానీ అంబేద్కర్ ను గుర్తించకుండా చైనా రష్యా కార్మిక నాయకులను కీర్తిస్తూ భారతదేశం మార్క్స్ అంబేద్కర్ అంటరానితనం కారణంగా అవమానించారన్నారు. ఆనాడు అంబేద్కర్ చేసిన కార్మిక చట్టాలను ఈనాడు మోడీ చంద్రబాబులు తూట్లు పొడుస్తుందన్నారు. 8 గంటల పని దినాలను పెంచుతూ కేంద్రం మరియు రాష్ట్రాల్లో కూడా మనువాద చట్టాలను తెచ్చారన్నారు. ఉపాధి హామీ కూలీలకు కూడా పని దినాలను తగ్గించి వేతనాలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వకుండా40% రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించాలని ఉపాధి హామీ చట్టాన్ని కి ఊపిరి తీసారన్నారు. ప్రభుత్వ పరిశ్రమల ను ఆదాని అంబానీల పరం చేస్తూ కార్మికుల పొట్ట కొడుతుందన్నారు. ప్రమాదంలో కార్మికులు చనిపోతే ఆరు నెలలలో కోర్టులో నష్టపరిహారం కోరుకుంటే సుప్రీంకోర్టుకెళ్లిన నష్టపరిహారం రాకుండా 2023 లో మోడీ ప్రభుత్వం కూలీల కడుపు కొట్టే చట్టం తీసుకొచ్చిందన్నారు. అంబేద్కర్ పోరాడి సాధించిన కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తున్న మనువాద మోడీ, చంద్రబాబు విదేశీ కంపెనీల కు వ్యతిరేకంగా దళిత బహుజన కార్మికులు పోరాడాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి, సమత దళ్ కన్వీనర్ మేడికొండ మురళి, మాదిగ పరిరక్షణ సమితి నాయకులు పత్రా బంగారం, బొమ్మల వంశీ, యానాది పరిరక్షణ సమితి కన్వీనర్ కోలా జీవరత్నం తదితరులు ఉన్నారు.



# వైవి సుబ్బారెడ్డి జన్మదినం సందర్భంగా మేదరమెట్లలో ఉచిత వైద్య శిబిరం







(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, మే1)

రాజ్యసభ సభ్యులు, టీటీడీ మాజీ ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి జన్మదినం సందర్భంగా మేదరమెట్ల గ్రామంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. మాజీ సర్పంచ్ జజ్జర ఆనందరావు ఆధ్వర్యంలో, ఒంగోలు ఎయిమ్స్ ఆసుపత్రి సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. శిబిరంలో వైద్యులు రోగులను పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు శిబిరాన్ని వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా వైఎస్ఆర్సీపీ ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, అద్దంకి పట్టణ అధ్యక్షుడు కాకాని రాధాకృష్ణమూర్తి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గుడిమెట్ల శేఖర్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు గోలి రమణబాబు, ముత్తవరపు రమణయ్య, ఎస్సీ సెల్ నాయకులు అశోక్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుడ్ హెల్ప్ ఆధ్వర్యంలో కార్మికులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన

### ఘనంగా అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మే1)

అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం కనిగిరి పట్టణంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్‌బాబు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరూ తెలుసుకుని ఉపయోగించుకోవాలని ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పించారు. ముఖ్యంగా భీమా పథకాలు, ఆరోగ్య సేవలు, పింఛన్ పథకాలు, కార్మిక నమోదు వంటి అంశాలపై వివరించారు.ఈ సందర్భంగా కార్మికులకు హక్కులు, బాధ్యతలు, భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. కార్మికులు తమ ఆరోగ్యం, భద్రత పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

# కార్మిక, కర్షక ఐక్యతతోనే సమాజ మార్పు సాధ్యం సిపిఎం నాయకులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే1)

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఒంగోలు సుందరయ్య భవనంలో మేడే సందర్భంగా సీనియర్ నాయకులు జాలా అంజయ్య ఎర్ర జెండాను ఆవిష్కరించారు కార్మిక వర్గ పోరాటాలకు ప్రతీకగా నిలిచే ఎర్ర జెండా ఎగురవేయడం ద్వారా కార్మికుల హక్కుల కోసం పోరాట స్ఫూర్తిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్.కే. మాబు అధ్యక్షత వహించారు ఆయన మాట్లాడుతూ, మే డే అనేది ప్రపంచ కార్మికుల పోరాట చరిత్రను ప్రతిబింబించే మహత్తర దినమని తెలిపారు. నేటి పరిస్థితుల్లో కార్మికుల హక్కులను కాపాడటానికి ఐక్యత మరింత అవసరమని, పార్టీ ఆధ్వర్యంలో కార్మిక ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ, మే డే యొక్క చారిత్రక నేపథ్యాన్ని వివరించారు. కార్మిక వర్గం సాధించిన హక్కులు ఎన్నో త్యాగాల ఫలితమని గుర్తుచేశారు. ప్రస్తుత కార్పొరేటీకరణ విధానాల కారణంగా కార్మికులపై పెరుగుతున్న భారం, హక్కుల హరింపు జరుగుతోందని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ, మే డే సందర్భంగా మహానేత సుందరయ్య గారి పుట్టినరోజును స్మరించుకున్నారు. నేటి సమాజంలో అమలు అవుతున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ, వాటికి వ్యతిరేకంగా బలమైన ప్రజా పోరాటాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం నిరంతర పోరాటమే మార్గమని పేర్కొన్నారు. ఒంగోలు నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మే డే అనేది కార్మికుల త్యాగాల ప్రతీక అని, ఎర్ర జెండా కార్మిక వర్గ పోరాటానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ప్రస్తుత సామాజిక,ఆర్థిక పరిస్థితుల్లో కార్మిక,కర్షక ఐక్యత అత్యంత కీలకమని, అదే సమాజ మార్పుకు దారి తీస్తుందని పేర్కొన్నారు. అందరూ ఐక్యంగా ముందుకు వచ్చి పోరాటాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి నరసయ్య, టి భగత్ సింగ్ రాజ్, ఎమ్ఎల్వి ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు బి రఘురామ్, కంకణాల రమాదేవి, సిపిఎం సభ్యులు ఎస్కే అమీర్, జి రవికుమార్, గురుస్వామి, మోహన్ పాల్గొన్నారు.

# శారీరక దృఢత్వం, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదం

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, మే 1)

శారీరక దృఢత్వం, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నెలరోజులపాటు నిర్వహించే వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని శుక్రవారం స్థానిక మినీ స్టేడియంలో ఆయన ప్రారంభించారు. వివిధ విభాగాలలో విద్యార్థుల ప్రదర్శనను కలెక్టర్ వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి క్రీడ వెనుక ఒక శాస్త్రీయ దృక్పథం ఉందన్నారు. అందుకే క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పెద్దపేట వేస్తున్నట్లు చెప్పారు. ఈ శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్రీడల్లో ప్రతిభ చూపిన వారికి ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయి అన్నారు. క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలకు కూడా విద్యార్థుల్లో జరుగుతాయని చెప్పారు. ఒంగోలులో ఒక క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు కూడా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి రాజరాజేశ్వరి, స్టెప్ సీఈఓ శ్రీమన్నారాయణ, బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ సురేష్, రాష్ట్ర కరాటే అసోసియేషన్ కార్యదర్శి ఎన్ మోహన్‌రావు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు కె భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.






# అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు







(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, మే1)

మండలంలోని గురిజేపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సౌకర్యాల పై ఆరా తీశారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పని సూచనలు చేశారు. చిన్నారులకు మంచి పౌష్టికాహారం అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అంగన్వాడీ సిబ్బందికి తెలిపారు. అలాగే గర్భిణీలు, బాలింతలకు రక్తహీనత రాకుండా మంచి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అంతకు ముందు గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# కార్మిక సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**కష్టజీవుల శ్రమతోనే రాష్ట్ర అభివృద్ధి**
**వైసీపీ హయాంలో కార్మిక రంగం నిర్లక్ష్యం**
**పింఛన్ల ద్వారా అభాగ్యులకు అండగా అభివృద్ధిలో దూసుకుపోతున్న రాష్ట్రం**
**అమరావతిలో భారీ ఇఎస్ఐసి ఆసుపత్రి నిర్మాణం**
**269 అన్న క్యాంటీన్ల ద్వారా డ్రైవర్లు, కూలీలు, కార్మికులకు కడుపునిండా భోజనం**
**ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**

**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, మే1)**

రాష్ట్రంలో కార్మికుల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. గత వైసీపీ హయాంలో కార్మిక రంగాన్ని జగన్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా పెన్షన్లను సంవత్సరానికి రూ.250 చొప్పున మాత్రమే పెంచి ప్రజలను మోసం చేసిందన్నారు. అయితే సీఎం చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన తొలి నెలలోనే పెన్షన్‌ను రూ.4000కు పెంచి "చేతల ప్రభుత్వం" అంటే ఏమిటో నిరూపించారని తెలిపారు. పేదలు, శ్రమజీవుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. పింఛన్ల ద్వారా అభాగ్యులకు అండగా నిలుస్తూ, అన్న క్యాంటీన్ల ద్వారా ఆకలి రహిత సమాజం నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 269 అన్న క్యాంటీన్ల ద్వారా డ్రైవర్లు, కూలీలు, కార్మికులు కడుపునిండా భోజనం పొందుతున్నారని, దీనివల్ల వారి ఖర్చులు తగ్గి కొంత ఆదా చేసుకునే అవకాశం కలుగుతోందని



వివరించారు. రాష్ట్రంలో ఉన్న 88 లక్షలకుపైగా అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం ప్రభుత్వ ప్రాధాన్యమని పేర్కొన్నారు. గత ఏడాది సెస్ రూపంలో వచ్చిన రూ.615 కోట్లను పూర్తిగా కార్మికుల కోసం వినియోగిస్తున్నామని తెలిపారు. పోలవరం, అమరావతి వంటి భారీ ప్రాజెక్టులు, పారిశ్రామిక కారిడార్లు అభివృద్ధి దిశగా దూసుకెళ్తున్నాయని, వీటి ద్వారా విస్తృతంగా ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయని అన్నారు. నైపుణ్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని ఏలూరి వెల్లడించారు. ఈ ఏడాది 25 వేల మంది కార్మికులకు శిక్షణ అందించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో కలిపి మరో 80 వేల మందికి శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. మొత్తంగా లక్ష మందికి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మికుల సౌకర్యార్థం విశాఖ, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి, నెల్లూరు నగరాల్లో 'లేబర్ అడ్డాలు' ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కార్మిక సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తూ, నిర్మాణ కార్మికుల కుమార్తెల వివాహానికి రూ.20 వేల ఆర్థిక సాయం, మహిళా కార్మికులకు మెటర్నిటీ బెనిఫిట్ కింద రూ.20 వేల సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. కార్మికుడు సహజ మరణం చెందినప్పుడు కుటుంబానికి రూ.60 వేల సహాయం, దహన సంస్కారాల కోసం రూ.20 వేల తక్షణ సాయం అందిస్తామని చెప్పారు. అలాగే కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రివెంటివ్ హెల్త్ స్క్రీనింగ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు కార్మిక కోడ్స్‌ను జూన్ నెలలో అమలు చేయనున్నట్లు తెలిపారు. అచ్యుతాపురం, గుంటూరు, కర్నూలు, శ్రీ సిటీ, తిరుపతి, నెల్లూరు ప్రాంతాల్లో కొత్త ఇఎస్ఐ ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అమరావతిలో భారీ ఇఎస్ఐసి ఆసుపత్రి నిర్మాణానికి కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. కష్టజీవుల శ్రమతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు.

## దుండి రాకేష్ పై దాడి తగదు ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదు



**(షణ్ముఖ వెలుగు, చీరాల, మే1)**

రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ దుండి రాకేశ్‌పై జరిగిన దాడి అత్యంత అమానుషమని చీరాల తెలుగు యువత అధ్యక్షుడు దోగుపర్తి బాలకృష్ణ మండిపడ్డారు. ప్రకటన ద్వారా ఆయన ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. రాజకీయాల్లో విభేదాలు ఉండటం సహజమని, అయితే వాటిని హింస ద్వారా వ్యక్తపరచడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని, ఎలాంటి అసంతృప్తి ఉన్నా ఓటు ద్వారానే వెల్లడించాలి తప్ప భౌతిక దాడులకు దిగడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. దాడులు, బెదిరింపులు వంటి హింసాత్మక చర్యలు రాజకీయ సంస్కృతికి మచ్చ తెస్తాయని, ఇటువంటి ఘటనలు సమాజంలో అశాంతికి దారితీస్తాయని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దుండి రాకేష్ పై జరిగిన దాడి ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొంటూ, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. రాజకీయాల్లో ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొనాలని దోగుపర్తి బాలకృష్ణ ఆకాంక్షించారు.

## గ్రామాల అభివృద్ధి కోసం గూడూరి ఎరిక్షన్ బాబు కృషి

**ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం**





**(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, మే1)**

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్న యర్రగొండపాలెం నియోజకవర్గం టిడిపి ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్ బాబు శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని అవ్వతాతలు, దివ్యాంగులకు స్వయంగా పెన్షన్ అందజేశారు. సంక్షేమ పథకాల అమలులో ఎవరూ వెనుకబడకూడదన్న భావంతో ప్రభుత్వం అందిస్తున్న సేవలను గ్రామస్థులకు మరింత చేరువ చేస్తున్నామని బాబు తెలిపారు.తర్వాత గ్రామంలో త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు రూ.7 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన మూడు డీప్ బోర్లను స్విచ్ ఆన్ చేసి ప్రజలకు అర్పించారు. గ్రామ ప్రజలు






ఇన్నాళ్లు ఎదుర్కొన్న నీటి సమస్య ఇకలేదని, ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందేలా అడుగులు వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.పిడికిటివారిపల్లి గ్రామంలో రూ.5 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను కూడా ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉంచడమే ఈ ప్లాంట్ లక్ష్యమని చెప్పారు.అలాగే ప్రజల రాకపోకల కోసం 20 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును కూడా ఎరిక్షన్ బాబు ప్రారంభించారు.అభివృద్ధి అంటే కేవలం రహదారులు, కట్టడాలు మాత్రమే కాదు... ప్రజలకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలు అందించడమే నిజమైన అభివృద్ధి అని ఆయన అన్నారు.ప్రజల సంక్షేమం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం నేను నిరంతరం పనిచేస్తాను. ప్రతి గ్రామం అభివృద్ధి చెందే వరకు నా పర్యటనలు,ప్రయత్నాలు ఆగవు. ప్రజల సమస్యల పరిష్కారం మా పార్టీ తొలి కర్తవ్యం అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల టిడిపి కన్వీనర్ పొట్ల గోవిందు,మాజీ కన్వీనర్ పయ్యావుల ప్రసాద్, టిడిపి నాయకులు శనగ నారాయణ రెడ్డి, కాకర్ల కోటయ్య, బోగోలు వెంకట సుబ్బారెడ్డి, ఎంపీటీసీ వెంగయ్య,పల్లపాటి బాదరయ్య, గజ్వల్లి భాస్కర్, కేసనపల్లి బక్కయ్య, ఎంపిడిఓ మరియదాసు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, నాయుడుపాలెం మరియు పిడికిటివారిపల్లి గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా మే డే వాడ వాడల రెపరెపలాడిన కార్మిక జెండా

**సిపిఐ జెండాను ఆవిష్కరించిన సిపిఐ సీనియర్ నాయకులు నూనె మోహన్రావు**
**ఏఐటియుసి జెండాను ఆవిష్కరించిన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే1)**

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా పారిశ్రామిక కేంద్రాల వద్ద, కార్మిక వాడలలో, కార్మిక సంఘాల కార్యాలయాలు వద్ద, సిపిఐ కార్యాలయాలు వద్ద సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు ఎర్రజెండాను ఎగుర వేశారు. ఒంగోలులోని సిపిఐ జిల్లా కార్యాలయం మల్లయ్య లింగం భవనంలో సిపిఐ సీనియర్ నాయకులు నూనె మోహన్రావు సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఒంగోలు ముఠా కార్మిక సంఘం కార్యాలయం వద్ద ఏఐటియుసి జెండాను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఆర్ వెంకట్రావు మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో ఏఐటీయుసి కీలక పాత్ర పోషించిందన్నారు. స్వతంత్రానంతరం దేశంలోని కార్మికుల పక్షాన నిలిచి అనేక కార్మిక హక్కులను, చట్టాలను పోరాడి సాధించిందన్నారు. అయితే దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ లను అమల్లోకి తెచ్చింది అన్నారు. దీనివల్ల కార్మికులు తమ హక్కులను, చట్టాలను కోల్పోతున్నారన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెనక తీసుకునేంతవరకు ప్రతి ఒక్క కార్మికుడు పోరాడాలని పిలుపునిచ్చారు. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు ఇతనికంగా ప్రపంచంలోని కార్మికులంతా ఐక్యంగా పోరాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ రామకృష్ణ, డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తని అంజయ్య, ఎస్డి సర్దార్, కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్‌తో పేదల ఆరోగ్యానికి సీఎం చంద్రబాబు నాయుడు అండ

**మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**





**(షణ్ముఖ వెలుగు, కొండపి, మే 1)**

సీఎంఆర్ఎఫ్ తో పేదల ఆరోగ్యానికి సీఎం చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు రూ.58.47 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల ఆరోగ్యం, వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. సీఎం.ఆర్.ఎఫ్ ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదల ఆరోగ్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. జగన్ పాలనలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస అవసరమైన సూది, దూది కూడా అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు "సంజీవని" పథకం ద్వారా ప్రజల హెల్త్ ప్రొఫైల్‌ను డిజిటలైజేషన్ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు







**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మే1)**

పల్నాడు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాచర్ల పట్టణం బస్టాండ్ సెంటర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గజమాలతో సత్కరించారు. అనంతరం వైయస్ఆర్‌సిపి కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో చరిత్ర సృష్టించిన కూటమి ప్రభుత్వం

## కజ్జం సైదయ్య



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మే 1)
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఎన్టీఆర్ భరోసా" పింఛన్ల పంపిణీ కార్యక్రమం పేదల పాలిట వరంగా మారింది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 60 వేల కోట్ల రూపాయలను అర్హులైన పింఛన్దారులకు నేరుగా అందించి కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. రాష్ట్రంలో మొత్తం 64.38 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నారు అని వృద్ధాప్య, వితంతు, వికలాంగ, ఒంటరి మహిళలకు నెలకు రూ.4,000 చొప్పున అందించడం జరుగుతుందని అలాగే పూర్తి వైకల్యం ఉన్నవారికి రూ.6,000, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.10,000, కిడ్నీ, తలసేమియా బాధితులకు రూ.15,000 పింఛన్‌ను ప్రతి నెల 1వ తేదీనే సచివాలయ సిబ్బంది ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్ అందించడం జరుగుతుందని తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం అని చెప్పిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆ మాటను నిజం చేశారన్నారు. గత ప్రభుత్వ హయాంలో రూ.3,000 ఉన్న పింఛన్‌ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.4,000కు పెంచి, పెంచిన మొత్తాన్ని 3 నెలల బకాయిలతో కలిపి రూ.7,000 చొప్పున జూలైలో అందించిన సంగతి మరొకసారి గుర్తు చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పేద, బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతోంది అని ఇది కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనం అని వెల్లడించారు. పేదవాడి కంట కన్నీరు తుడవడమే మా కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా గత నెల 23 నెలలుగా దాదాపు 60 వేల కోట్ల రూపాయలను నేరుగా లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య మాచర్ల పట్టణ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో వెల్లడించారు. పింఛన్ పంపిణీ కార్యక్రమంలో 17వ వార్డు బూత్ ఇంచార్జి పిన్నంశెట్టి కృష్ణ, సచివాలయ సిబ్బంది రమ్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.

---

## కార్మిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే ప్రతాప్ కుమార్




(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మే1)
కార్మిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని సిఐటియు జిల్లా కమిటీ కార్యదర్శి జి ప్రతాప్ కుమార్ అన్నారు. మేడే జెండా అవిష్కరణ సందర్భంగా చిన్నగంజాం గ్రామంలోని అంబెద్కర్ సెంటర్ నందు జి ప్రతాప్ కుమార్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రిక్షా సంఘ నాయకుడు జి.పుల్లారావు మేడే జెండా అవిష్కరించి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. ఇ సందర్భంగా ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ కార్మికులు దేశాభివృద్ధికి మూలస్తంభాలు, వారి సంక్షేమం, భద్రత చూడటం ప్రభుత్వ ప్రాథమిక విధి అని అన్నారు. కార్మికులు తమ హక్కుల కోసం చారిత్రాత్మకంగా పోరాడి సాధించుకున్న హక్కులను పని గంటలు, కనీస వేతనం మొదలైనవి కాపాడుకోవడం కోసం పోరటం చేయ్యలన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వర్గీయ అసోది రమణారెడ్డి, గోపిరెడ్డి జ్ఞాపకార్థం కార్మికులకు మజ్జిగ పంపిణీ నిర్వహించారు. అనంతరం సాయంత్రం మేడే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిక్షా, ఆటో కార్మికులు, మహిళ కార్మికులు పాల్గొన్నారు.


## జిల్లా నూతన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మే 1)
ప్రకాశం జిల్లా నూతన జడ్జి ఏ సత్యానంద్‌ను శుక్రవారం జిల్లా కోర్టు కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయశాఖ, పోలీసు శాఖల సమన్వయంతో పనిచేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా కృషి చేయడంపై ఇరువురు చర్చించారు. న్యాయ, పోలీసు శాఖల పరస్పర సమన్వయం మరింత మెరుగుపడేలా చేస్తూ, నేరస్తులకు త్వరితగతిన శిక్ష పడేలా, బాధితులకు న్యాయం అందేలా పోలీసు శాఖ తరపున కృషి చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## వైవి సుబ్బారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మే 1)
రాజ్యసభ సభ్యులు, ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పలువురు వైసీపీ నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి అన్నా రాంబాబు కుమారుడు అన్నా కృష్ణ చైతన్య, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్, ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ మాజీ డైరక్టర్, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు మేడా బద్రీనాథ్ లు మర్యాదపూర్వకంగా కలిసి ఆయన పూల బొకేలు అందజేసి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులు సుబ్బారెడ్డి పై ఎల్లవేళలా ఉండాలని, మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ప్రజా క్షేత్రంలో వైవి సుబ్బారెడ్డి సేవలు ప్రవర్ధమానంగా విలసిల్లాలని కోరారు.

---

## యర్రగొండపాలెం అంతా ఒకే సంబరం

### అట్టహాసంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు
### ఘనంగా నిర్వహించిన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే1)
యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైఎస్ఆర్ సెంటర్‌లో ఉన్న మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నినాదాలతో ఊరేగింపుగా భారీ ర్యాలీ స్థానిక వైష్ణవి గార్డెన్స్ వరకు నిర్వహించారు. ఎమ్మెల్యే చంద్రశేఖర్ జన్మదినాన్ని పురస్కరించుకుని గుంటూరు శంకర్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యం కోసం వచ్చిన ప్రజలతో ఆయన ఆత్మీయంగా మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని అవసరమైన సహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. ప్రజల పట్ల తనకున్న సేవాభావాన్ని మరోసారి చాటుకుంటూ ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముసలారెడ్డి, గంట రమణారెడ్డి, వెంకటేశ్వర్లు, రాష్ట్ర విభజన విభాగ కార్యదర్శి ఏరువా శేషసేనారెడ్డి, పెద్దారవీడు మండల ఉపాధ్యక్షులు ఆవులయ్య యాదవ్, బుజ్జి, నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.





## ఏలూరి చొరవతో సత్వర వైద్య సాయం

### 12 గంటల్లోనే ఎల్ఓసీ మంజూరు



(షణ్ముఖ వెలుగు, యద్దనపూడి, మే1)
మండలంలోని పూనూరు ఎస్సీ కాలనీకి చెందిన మేరిగ స్వరాజ్యం (శామ్యూల్ రాజు తల్లి) ప్రమాదవశాత్తు తొడ ఎముక విరగడంతో చిలకలూరిపేటలోని ఆర్‌కే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులతో ఉన్న నేపథ్యంలో విషయం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే తక్షణ చర్యలు చేపట్టి, ప్రభుత్వం నుంచి రూ.76,409 విలువైన ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్)ను కేవలం 12 గంటల వ్యవధిలోనే మంజూరు చేయించారు. దీంతో బాధితురాలికి అవసరమైన వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయి. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించి పేదలకు అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుపై స్థానిక నేతలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## వైవి సుబ్బారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన కరణం వెంకటేష్



(షణ్ముఖ వెలుగు, చీరాల, మే1)
వైయస్సార్ పార్టీ రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి జన్మదిన సందర్భంగా చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని వారి నివాసానికి వెళ్లిన వెంకటేష్ బాబు, పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ బాబు మాట్లాడుతూ వైవీ సుబ్బారెడ్డి నాయకత్వం పార్టీకి బలాన్ని చేకూరుస్తుందని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి, ప్రజా సేవలో ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. అదేవిధంగా, రాష్ట్ర అభివృద్ధి దిశగా ఆయన మరింతగా సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ, ఆయురారోగ్యాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

---


## పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ


### టిఎన్‌టిసి రాష్ట ఉపాధ్యక్షుడు గోగినేని రామారావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే1)
ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆదేశానుసారం స్థానిక 35వ డివిజన్ నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ జరిగింది. ప్రతి నెలా ఒకటో తేదీనే వృద్ధులకి పెన్షన్ రూ.4,000లు, వికలాంగులకి రూ.6,000లు, పూర్తిగా బెడ్ మీద ఉన్నా వ్యాధి గృస్తులకు రూ.15,000లురావడంతో సమాజంలో గౌరవంగా బ్రతుకుతున్నామని అలాగే మందులకు, తమ అవసరాలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని పెన్షన్ లబ్దిదారులు ఆనందం వ్యక్తపరిచారు. అలాగే నారా చంద్రబాబు నాయుడుకి ఈ కూటమి ప్రభుత్వానికి అండగా ఉంటామని పెన్షన్ లబ్ధిదారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 35వ డివిజన్ అధ్యక్షులు ఎస్ఏటి రాజేష్, మలిపెద్ది నాగేశ్వరరావు, కేఎస్ఎస్ సభ్యులు మారెళ్ళ నాగలింగేశ్వరరావు, నాయకులు నాగేశ్వర్ నాయక్, స్వర్ణ వార్డ్ డిజిటల్ అసిస్టెంట్ సింగమనేని భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## వైవి సుబ్బారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ పెరుగు మురళీకృష్ణ యాదవ్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మే 1)
రాజ్యసభ సభ్యులు, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కనిగిరి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరక్టర్ డాక్టర్ పెరుగు మురళీకృష్ణ యాదవ్ శుక్రవారం హైదరాబాద్‌లోని వైవి సుబ్బారెడ్డి నివాసంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులు సుబ్బారెడ్డి పై ఎల్లవేళలా ఉండాలని, మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెరుగు మురళీకృష్ణ వెంట మాజీ ఎంపిటిసి వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.